



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 125 | 26-07-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | published from Nalgonda, circulated throughout Telanagana state | పేజీలు : 12 వెల: రూ. 1.00




## డిమాండ్లను అంగీకరించిన కేంద్రం...

# నిరసన విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ

- ప్రధాన డిమాండ్లకు కేంద్రం అంగీకరించడంతో నిరసన విరమించిన సీజేపీ
- నీట్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం హామీ
- 36 రోజుల పాటు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కొనసాగిన ఆందోళన
- కేంద్ర మంత్రులు, సీజేపీ నేతల సంయుక్త మీడియా సమావేశంలో ప్రకటన

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో గత కొన్ని వారాలుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తమ నిరసనను విరమించింది. తమ ప్రధాన డిమాండ్ అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో పాటు, ఇతర డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రులు, సీజేపీ ప్రతినిధులు సంయుక్తంగా .


– మిగతా 2లో...


# దిగొచ్చిన ధర్మేంద్ర ప్రధాన్...

## కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా



- నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ తప్పుకొంటున్నట్లు ప్రకటన
- గత కొన్నిరోజుల పరిణామాలు బాధించాయని వ్యాఖ్య
- వ్యక్తిగత ప్రతిష్ఠకు పోవడం లేదని వెల్లడి
- యువత ఆకాంక్షలను గౌరవిస్తున్నట్లు లేఖలో పేర్కొన్న వైనం
- మోదీకి రాజీనామా పత్రాన్ని పంపిన ప్రధాన్

దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్, పరీక్షల అక్రమాలపై కొనసాగుతున్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి సమర్పించిన ఆయన.. దేశ యువత ఆకాంక్షలను గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ.. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణల కోసం పనిచేస్తున్నానని పేర్కొన్నారు. నీట్–యూజీ పరీక్షలో అక్రమాలు వెలుగులోకి రాగానే కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ దర్యాప్తునకు ఆదేశించిందని, పరీక్షను రద్దు చేసిరీ–ఎగ్జామ్ నిర్వహించిందని గుర్తు చేశారు. వచ్చే ఏడాది నుంచి


– మిగతా 2లో...


# రాహుల్ పోరాటం,

## విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది: పొన్నం ప్రభాకర్


2


- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపన్న పొన్నం
- కేంద్రంపై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని వ్యాఖ్య



దేశవ్యాప్తంగా వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ (చీజుజు) పరీక్షలో ప్రశ్నపత్రాల లీకేజీని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను నిశితంగా పర్యవేక్షిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి విఘాతం కలగనివ్వబోమని శుక్రవారం నాటి విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.గతంలో కేవలం తాత్కాలిక చర్యలకే పరిమితం కావడం వల్లే సమస్యలు పునరావృతమవుతున్నాయని జస్టిస్ పి.ఎస్. నరసింహా, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. పరీక్షల నిర్వహణను శాశ్వత ప్రాతిపదికన క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. నీట్


– మిగతా 2లో...


- విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినడానికి వీల్లేదన్న సుప్రీంకోర్టు
- నీట్ సంస్కరణలపై కేంద్రం చర్యలను పర్యవేక్షిస్తామని వెల్లడి
- రాధాకృష్ణన్ కమిటీ సిఫారసులపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం
- కమిటీ సిఫారసులను మించి సంస్కరణలు తెస్తామన్న కేంద్రం
- తదుపరి విచారణను ఆగస్టు 3వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం

# నీట్ పేపర్ లీకేజీలు:

## కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

## ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోయిన చాట్‌జీపీటీ..

# యూజర్ల ఇబ్బందులు

- ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోయిన చాట్‌జీపీటీ సేవలు
- వేలాది మంది యూజర్లు ఎదుర్కొన్న సాంకేతిక సమస్యలు
- సమస్యను గుర్తించి పరిష్కరించినట్లు తెలిపిన ఓపెన్‌ఏఐ
- అమెరికా, భారత్ సహా పలు దేశాల్లో కనిపించిన ప్రభావం




ప్రముఖ కృత్రిమ మేధ (ఏఐ) చాట్‌బాట్ 'చాట్‌జీపీటీ' సేవలకు శనివారం ప్రపంచవ్యాప్తంగా అంతరాయం కలిగింది. సాంకేతిక లోపాల కారణంగా అమెరికా, భారత్, యూరప్, జపాన్ సహా పలు దేశాల్లోని వేలాది మంది వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉచిత వెర్షన్‌తో పాటు పెయిడ్ సబ్‌స్క్రైబర్లు సైతం ఈ సమస్యను ఎదుర్కోవడం గమనార్హం. ఔటేజ్‌లను ట్రాక్ చేసే డౌన్‌డిటెక్టర్ ప్రకారం,శనివారం మధ్యాహ్నం


– మిగతా 2లో...


# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్.. 'దేశమే ముందు' అని ప్రశంస

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రశంసించిన బండి సంజయ్
- ఇది బీజేపీ 'దేశమే ముందు' అనే సిద్ధాంతానికి నిదర్శనమన్న కేంద్రమంత్రి
- పదవులు శాశ్వతం కాదని, ప్రజా విశ్వాసమే ముఖ్యమని వ్యాఖ్య


2


# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే ప్రచారంలో నిజం లేదు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- ఉద్దేశపూర్వకంగా కొందరు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్న పొంగులేటి
- కాంగ్రెస్ పాలనలో 20 శాతం వరకు రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందిందని వెల్లడి
- హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నామన్న మంత్రి




2

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# డిమాండ్లను అంగీకరించిన కేంద్రం... నిరసన విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ

-మొదటి పేజీ తరువాయి

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం... కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ లతో సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా మరో దఫా చర్చలు జరిపారు. చర్చలు ముగిసిన అనంతరం జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లకు అంగీకరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందన్న సద్భావనతో నిరసనను తక్షణమే విరమిస్తున్నట్లు వారు తెలిపారు. తమ మద్దతుదారులంతా శాంతియుతంగా ఇళ్లకు తిరిగి వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి రాజీనామాతో పాటు, ప్రభుత్వం మరికొన్ని కీలక హామీలు ఇచ్చినట్లు సీజేపీ నేతలు వెల్లడించారు. నీట్ ఆందోళనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన పోలీసు కేసులను ఉపసంహరించుకుంటామని, భవిష్యత్తులో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, నీట్ వ్యవహారంలో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నిబంధనల ప్రకారం గరిష్ఠ పరిహారం అందజేస్తామని స్పష్టం చేసిందని వివరించారు. ఈ సందర్భంగా సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "ప్రభుత్వం మా డిమాండ్లను అంగీకరించింది. కాబట్టి ఆందోళన చేస్తున్న వారందరూ తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని కోరుతున్నాం" అని అన్నారు. అశుతోష్ రంకా మాట్లాడుతూ, "36 రోజుల నిరసన తర్వాత ప్రభుత్వం దిగివచ్చింది. మా డిమాండ్లు తీవ్రమైనవి కావు, చాలా సాధారణమైనవి. ఇప్పుడు ప్రభుత్వం వాటిని ఆమోదించింది" అని పేర్కొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోయిన చాట్‌జీపీటీ.. యూజర్ల ఇబ్బందులు

-మొదటి పేజీ తరువాయి

సుమారు 1,500 మందికి పైగా యూజర్లు సమస్యలను రిపోర్ట్ చేశారు. వీరిలో దాదాపు 80 శాతం మంది చాట్‌జీపీటీ వెబ్‌సైట్ పనితీరుపై ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా లాగిన్ కాకపోవడం, ప్రాంప్ట్‌లకు స్పందన రాకపోవడం, పాత చాట్ హిస్టరీ లోడ్ కాకపోవడం వంటి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వెబ్‌సైట్‌తో పాటు మొబైల్ యాప్‌లలో కూడా 'సర్వీస్ అందుబాటులో లేదు' అనే సందేశాలు దర్శనమిచ్చాయి. ఈ అంతరాయంపై చాట్‌జీపీటీ మాతృసంస్థ 'ఓపెన్‌ఏఐ' స్పందించింది. తమ అధికారిక స్టేటస్ పేజీలో సమస్యను గుర్తించినట్లు ప్రకటించిన సంస్థ, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టి సేవలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. అనంతరం కొద్దిసేపటికే సేవలను పునరుద్ధరించినట్లు వెల్లడించింది. ప్రస్తుతం వ్యవస్థలన్నీ సాధారణ స్థితికి చేరుకున్నాయని సంస్థ స్పష్టం చేసింది.

# నీట్ పేపర్ లీకేజీలు: కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

-మొదటి పేజీ తరువాయి

నిర్వహణలో పారదర్శకతను పెంచేందుకు నియమించిన రాధాకృష్ణన్ కమిటీ సిఫారసుల అమలుపై చేపట్టిన చర్యలను వివరిస్తూ సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని (NTA) సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. రాధాకృష్ణన్ కమిటీ సిఫారసుల కంటే లోతైన సంస్కరణలను అమలు చేస్తున్నామని కోర్టుకు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలగనివ్వబోమని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ అంశంపై సమగ్ర నివేదికను సమర్పించేందుకు తమకు కొంత సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. సొలిసిటర్ జనరల్ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, తదుపరి విచారణను ఆగస్టు 3వ తేదీకి వాయిదా వేసింది. నీట్ నిర్వహణలో వ్యవస్థాగత సంస్కరణలు చేపట్టాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (FAIMA) సహా పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై కోర్టు ఈ విచారణ చేపట్టింది. ?

# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే ప్రచారంలో నిజం లేదు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ వద్ద ఉన్న స్పష్టమైన గణాంకాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. గత రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని, ప్లాట్ల విక్రయాలు ఏకంగా 40 శాతం వరకు పెరిగాయని వెల్లడించారు. గత పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలోనే రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పుంజుకుందని తెలిపారు.ం 2004-2014 మధ్య నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ సెక్టార్ అభివృద్ధితో హైదరాబాద్ రోల్ మోడల్‌గా మారి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని మంత్రి గుర్తుచేశారు. ఇటీవలి దావోస్ పర్యటనలో కూడా పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు నగరంలో పెట్టుబడులకు ఆసక్తి చూపారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.7 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టును చేపడుతున్నామని... తొలి విడత 28 కిలోమీటర్ల పరిధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే పాతబస్తీని కలుపుతూ రెండో విడతగా రూ.24 వేల కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో భూముల భద్రత, భరోసా కోసం 'భూభారతి' చట్టాన్ని అందుబాటులోకి తెచ్చామని, దానిలోని చిన్నపాటి సాఫ్ట్‌వేర్ సమస్యలను మరో 15-20 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జీహెచ్ఎంసీ/కోర్ పరిధిలోని పేదల కోసం తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ ప్రతినిధుల కోరిక మేరకు అనుమతుల ప్రక్రియలో 'ఫాస్ట్ ట్రాక్' సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

# రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది: పొన్నం ప్రభాకర్

-మొదటి పేజీ తరువాయి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ పోరాటం, దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దనే బలమైన గుణపాఠం కేంద్రానికి దక్కిందని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి మెట్టు అని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, మెట్రో సేవలు బంద్ చేసి, లాఠీ ఛార్జీలు జరిపినా వెరవకుండా వేలాది మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొనడం కేంద్రంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఉద్యమించి విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజావ్యతిరేక విధానాలపై ఇదే రీతిలో ఐక్యంగా పోరాడాలని ఆయన



పిలుపునిచ్చారు.

# దిగొచ్చిన ధర్మేంద్ర ప్రధాన్... కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా

-మొదటి పేజీ తరువాయి

కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేశాయని ప్రధాన్ చెప్పారు. పరీక్షా మాఫియా వల్ల ఒక్క ప్రతిభావంతుడికీ అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతో మొదటి రోజు నుంచే తాను బాధ్యత తీసుకున్నానని తెలిపారు. అయితే రీ-ఎగ్జామ్ ఫలితాల సమయంలో కొందరు బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. గత పది రోజులుగా జరిగిన పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని, ఇది వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని ప్రధాన్ స్పష్టం చేశారు. జంతర్‌మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, దేశ వ్యతిరేక శక్తులు ఈ అంశాన్ని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా కాపాడేందుకు, వారు చదువుపై దృష్టి పెట్టేలా చేయడానికే తాను రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన, ప్రజాసేవను ఇకముందు కూడా కొనసాగిస్తానని పేర్కొన్నారు. కొందరు నిరుద్యోగులను ఉద్దేశించి సీజేఐ చేసిన వ్యాఖ్యలతో పుట్టిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ).. నీట్ పేపర్ లీక్, విద్యావ్యవస్థలో అవకతవకలపై 2026 జూన్ నుంచి ఉద్యమం మొదలుపెట్టింది. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజుల నిరాహార దీక్షతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. ఢిల్లీలోని జంతర్‌మంత్ వేదికగా సాగిన ఈ పోరు అనతి కాలంలో అనూహ్య ఆదరణను సొంతం చేసుకుంది. జులై 20న పార్లమెంట్ ముట్టడి లక్ష్యంగా తలపెట్టిన 'చలో సంసద్' కార్యక్రమంతో ఉద్యమం మరో స్థాయికి చేరింది. పోలీసుల లాఠీఛార్జి, వాంగ్‌చుక్‌ను బలవంతంగా ఆసుపత్రికి తరలించడం వంటి పరిణామాలతో దేశవ్యాప్తంగా యువత, ప్రముఖులు తమ గొంతుకను వినిపించారు. దీంతో దిగొచ్చిన కేంద్రం విద్యార్థులతో చర్చలు ప్రారంభించింది. స్వయంగా ప్రధాని ఉద్యమాన్ని చల్లార్చేందుకు ప్రకటనలు చేశారు. నీట్ పేపర్ లీక్‌కు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేపర్ లీక్ కేసులను వేగంగా విచారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలాగే సంబంధిత చట్టాలను సైతం కఠినతరం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులతో శుక్రవారం రెండు దఫాలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లను ఉంచారు. వాటిలో నీట్ పేపర్ లీక్ వల్ల చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసన చేపట్టిన విద్యార్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోబోమని హామీ వంటి వాటికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. దీంతో వాంగ్‌చుక్ సైతం తన దీక్షను విరమించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో మాత్రం సంశయించింది. కానీ, విద్యార్థులు ఆ విషయంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పడంతో మంత్రి రాజీనామా చేయక తప్పలేదు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్.. 'దేశమే ముందు' అని ప్రశంస

-మొదటి పేజీ తరువాయి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. ఇది బీజేపీ అనుసరించే "దేశం మొదట, పార్టీ తర్వాత, వ్యక్తిగతం ఆఖరు" అనే మూల సిద్ధాంతానికి నిదర్శనమని ఆయన శనివారం పేర్కొన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజల విశ్వాసమే అత్యంత కీలకమని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థి ఉద్యమ నేత స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా కీలక బాధ్యతల వరకు ధర్మేంద్ర ప్రధాన్ దశాబ్దాలుగా దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ



నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే ప్రజల గొంతుకను వినడం, వారి అభిప్రాయాలను గౌరవించడమేనని బండి సంజయ్ వివరించారు. క్లిష్ట సమయాల్లో బాధ్యతను స్వీకరించే ధైర్యం ప్రదర్శించడమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎదురైన అవకతవకలపై విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో, ప్రజాభిప్రాయానికి విలువనిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఆయన నైతిక విలువలకు నిదర్శనమని కొనియాడారు. నీట్-యూజీ సహా పలు పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ పరిణామాల మధ్యే ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన రాజీనామా లేఖను సమర్పించారు. కాగా, ఇది ప్రజాస్వామ్య పోరాట ఫలితమని, యువత ఉద్యమానికి లభించిన విజయమని ప్రతిపక్ష నేతలు అభివర్ణిస్తున్నారు.

# రాజీ మార్గంతో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఉపయోగపడుతుంది:

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు:**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై, 25) అక్షర కలం,:**

నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమన్వయ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ, రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సెప్టెంబర్ 12న జరగనున్న 3వ జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి అన్ని బృందాలు సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 20న జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా మొత్తం 5,300 కేసులు పరిష్కరించిన నారాయణపేట జిల్లా రాష్ట్రంలో 18వ ర్యాంక్ సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన న్యాయమూర్తులు, పోలీస్ అధికారులను అభినందించారు. సెప్టెంబర్ 12న జరిగే లోక్ అదాలత్‌లో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, ఎన్ఐ యాక్ట్, ఈపీ కేసులు, సైబర్ క్రైమ్, ఎన్‌బీడబ్ల్యూ కేసులు పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా జైలులో ఉన్న ఖైదీల కేసులకు ప్రాధాన్యం ఇవ్వాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను యథావిధిగా కొనసాగించాలని కూడా ఆయన సూచించారు. భరోసా, సఖి కేంద్రాల సిబ్బందితో మాట్లాడిన ఆయన, పోక్సో కేసుల తప్పనిసరి నివేదికలు, గుర్తింపు రక్షణ, వేగవంతమైన విచారణల గురించి ఆరా తీశారు. ఈ సమావేశంలో




డి.ఎల్.ఎస్.ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్, జూనియర్ సివిల్ జడ్జి సుస్మిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అవినాష్, డీఎస్పీ లింగయ్య, డీఈఈ రాములు, పోలీస్ సిబ్బంది, భరోసా, సఖి సెంటర్ సిబ్బంది, సీడబ్ల్యూసీ సభ్యురాలు రాధా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి 79 వ జయంతి వేడుకలు :



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై, 25) అక్షర కలం:**

మరికల్ మండల కేంద్రంలో శనివారం, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయులు వీరారెడ్డి 79వ జయంతిని పురస్కరించుకుని, మండల కేంద్రంలో తెలంగాణ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన చేసిన సేవలను మరికల్ మండలం కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు అరటి పండ్లు బ్రెడ్ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. వీరితో పాటు మరికల్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు అభిమానులు పాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

**అక్షర కలం : చిట్యాల**



నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని బి.ఎన్.రెడ్డి ఫంక్షన్ హాల్‌లోనే నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు అమరోజు వెంకటేశం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు చికిలం మెట్ల అశోక్ మాట్లా డుతూ ఎస్సీలకు వర్తించే అన్ని సంక్షేమ సౌకర్యాలను నాయి బ్రాహ్మణులకు కూడా వర్తింపజేయాలి అని క్షవరవృత్తిదారులకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన పేద నాయి బ్రాహ్మణులందరికీ ఇందిరమ్మ లేదా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలి అని . నాయి బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అమరోజు శ్రీరాములు, వావిళ్ళ కృష్ణయ్య, అమరోజు కృష్ణ, జంపాల వెంకన్న, చికిలం మెట్ల పాపయ్య, చెన్నారపు నరసింహ, అక్కెనపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు...

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఉపాధ్యాయురాలిగా మారిన కలెక్టర్

**-పాఠాలు బోధించి సామర్థ్యాలు పరిశీలన**
**-సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రతి మాసింగ్**

**మెదక్, జూలై 25(అక్షరకలం)**

విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని, అప్పుడే భవిష్యత్ కు మంచి మార్గం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు.శనివారం జిల్లాలోని చేగుంట మండల పరిధిలో గల కేజీబీవీని కలెక్టర్ సందర్శించారు. ముందుగా 06,07 తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు, 08 వరకు టేబుల్స్ చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 10వ తరగతిలో అన్ అకాడమీ తరగతులను పరిశీలించారు, ఫాస్ట్ మ్యాథ్స్, గెట్ ఐటీ రైటే పుస్తకాల ప్రాధాన్యతను తెలుసుకోవాలన్నారు.కొన్ని కంప్యూటర్లు మరమ్మతులు గురికాబడినవని కలెక్టర్ తెలుసుకొని వెంటనే బాగు చేయించి అందరికీ ఆన్ అకాడమీ అందుబాటులో తీసుకురావాలన్నారు. వంట గదిలోకి వెళ్లి వంట సరకులను, సిద్ధం చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. .డైట్ చార్ట్ ప్రకారం వంటలు చేశారా? లేదా? అని అడిగి, ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? కలెక్టర్ ఆరా తీశారు.కేజీబీవీ పరిసరాల చుట్టూ పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలని, ఎలాంటి చెత్తచెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ను కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేజీబీవీలలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలుచేపట్టాలన్నారు.అందరికీ అన్ని అంశాలు తెలియదని, ప్రతిరోజూ చదివితే తెలియని అంశాల మీదపట్టుసాధించవచ్చన్నారు.ప్రతి పోటీ పరీక్షలో మ్యాథ్స్ తప్పనిసరిగా ఉంటుందని, ఫాస్ట్ మ్యాథ్స్ పుస్తకంలోని అంశాలను నేర్చుకుంటే గణితంలో ఉండే లెక్కల సాధన సులభ తరం అవుతుందని యూట్యూబ్ వీడియోల కంటే అన్ అకాడమీ



తరగతులు చాలా ఉపయోగపడ తాయన్నారు. ప్రణాళికా ప్రకారంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్నీ బోధించాలన్నారుసమస్యలు ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులు ఆదేశించారు .ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, బి డబ్ల్యు ఓ హేమా భార్గవి, ఎంపీడీవో చెన్నారెడ్డి,గణాంక అధికారి నవీన్ కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్ష బావ పరిస్థితులను ఎదుర్కొందాం....

**కొల్చారం, జూలై 25(అక్షరకలం):-**

మెదక్ జిల్లా కొల్చారం గ్రామ పంచాయతీ శనివారం నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో బి వి జి రామ్ జి ఫామ్ ఫౌండ్ జలసిరి కార్యక్రమాన్ని గ్రామపంచాయతీలో ఎల్‌నినో ప్రభావం వల్ల ఎదురుకానున్న వర్షాభావం, నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి ఇంకుడు గుంతలు, ఫారంపాండ్లు (పంట కుంటలు), ఊట కుంటలు, బోర్?వెల్ రీఛార్జ్ నిర్మాణాలను గురించి కొల్చారం గ్రామసభ కార్యక్రమంలో తెలియజేశారు గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత లు ఏర్పాటు చేసుకోవాలని పంట పొలాల్లో ఫామ్ ఫౌండ్ వర్షపు నీరుని వృధా పోకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని అందుకు కావలసిన పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామం సర్పంచ్ దేవన్న గారి శేఖర్, ఉప సర్పంచ్ కోరంపల్లి రాణి గోపి,



సెక్రటరీ ప్రశాంత్, ఏపీవో మహిపాల్ రెడ్డి, ఎం పి ఓ పోచయ్య, జిపిఓ స్వామి దాస్, కరోబార్ వడ్ల ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ అంజశీ మ్, వార్డు సభ్యులు కృష్ణ, అంజనిపుత్ర, సత్యనారాయణ, , వనమాల శ్రీధర్, బి ఎల్ వో లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా గొప్ప చారిత్రాత్మక ప్రజాస్వామ్య విజయం

**-వేలాదిమంది యువతపై జరిగిన క్రూరమైన దాడికి బాధ్యత వహిస్తూ నరేంద్ర మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**-యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్లాపురం మధు**

**అక్షర కలం సిద్దిపేట జూలై 25:**

సోనం వాంగ్ చుక్ 25 రోజుల సుదీర్ఘ నిరాహార దీక్ష తర్వాత, లక్షలాదిమంది యువత మరియు విద్యార్థుల నిరసనల తర్వాత మోడీ నీట్ పేపర్ లీకేజీ పై స్పందించడం అలాగే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేసిన సందర్భంగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్, యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఇది గొప్ప చారిత్రక విజయం అని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది అని నినదించారు.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్లాపురం మధుమాట్లాడుతూ ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నికైన బిజెపి కేంద్ర ప్రభుత్వం దాదాపు 25 రోజుల తర్వాత దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నీట్ పేపర్ లీకేజీ పై నిరసన చేపడుతుంటే, ఎట్టకేలకు ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం మరియు నరేంద్ర మోడీస్పందించడానికి ఇన్ని రోజులు పట్టింది. ఇంతటితో సరిపెట్టుకుంటే ఈ దేశ యువతకు సరిపోదు. కచ్చితంగా రాజకీయాల్లో జవాబు దారితనం రావాలి. అలాగే పదవులు పార్టీ సొత్తు కాదు, ఎవరి వ్యక్తిగత సొత్తు కాదు, ప్రజాసొత్తు. ఎప్పుడైతే ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందో అప్పుడు వారు వెంటనే తమ పదవుల నుండి దిగిపోవాలని అన్నారు. ఈనెల 20వ తేదీన ఢిల్లీలో వేలాదిమంది గాయాల పాలైన యువతకునరేంద్రమోడీబహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ



సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి గుడికందుల రవి మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా జరిగినటువంటి నిరసనల్లో యువతపై పెట్టినటువంటి కేసులను వెనక్కి తీసుకోవాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని ప్రక్షాళన చేయాలని అలాగే నీట్ పేపర్ ని ఆన్లైన్ విధానంలో నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్య క్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు హేమంత్, మణికంఠ, రాజు,వరుణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో మహిళా ఆత్మహత్యాయత్నం

**-సకాలంలో స్పందించిన కరీంనగర్ రూరల్ పోలీసులు**

**కరీంనగర్, జూలై 25, (అక్షర కలం):**

కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వివాహితను కరీంనగర్ రూరల్ పోలీసులు సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడు గ్రామానికి చెందిన నేతి మానస (23) శనివారం ఉదయం కుటుంబ సమస్యలతో తన ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు యత్నిస్తున్నట్లు రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డికి సమాచారం అందింది .వెంటనే ఆయన బ్లూ కోల్ట్ సిబ్బంది కానిస్టేబుల్ అఫ్జల్, హోంగార్డు ప్రసాద్‌లను సంఘటనా స్థలానికి పంపించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళ నిప్పంటించుకోకుండా అడ్డుకుని, ఆమెకు కౌన్సెలింగ్ నిర్వహించారు.అనంతరం కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. మహిళకు చిన్నారి కుమార్తె ఉండటంతో పోలీసుల సకాల స్పందనతో ఓ కుటుంబం విషాదంలోకి వెళ్లకుండా నిలిచిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మహిళ ప్రాణాలను కాపాడడంలో సమయస్ఫూర్తి ప్రదర్శించిన రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి, కానిస్టేబుల్ అఫ్జల్, హోంగార్డు ప్రసాద్‌లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం,ఏసీపీ విజయ్ కుమార్ అభినందించారు.కుటుంబ సమస్యలు లేదా వ్యక్తిగత ఇబ్బందులు ఎదురైనప్పుడు ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోకుండా కుటుంబ సభ్యులు,స్నేహితులు లేదా పోలీసులను సంప్రదించాలని కరీంనగర్ రూరల్



పోలీసులు ప్రజలకు సూచించారు.

# ఎంపీ వద్దిరాజుకు వెల్లువెత్తిన శుభాకాంక్షలు, సన్మానాలు

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**

రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, పార్లమెంటరీ పార్టీ లీడర్ గా నియమితులైన వద్దిరాజు రవిచంద్రకు శుభాకాంక్షలు, సన్మానాలు వెల్లువెత్తాయి.అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంఛార్జిగా కూడా వ్యవహరిస్తున్న ఎంపీ రవిచంద్ర, పార్లమెంటరీ పార్టీ లీడర్ గా నియమితులైన తర్వాత మొట్టమొదటి సారి పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు గాను శనివారం కొత్తగూడెం జిల్లా కేంద్రానికి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన్ను బీఆర్ఎస్ నాయకులు, పలువురు ప్రముఖులు కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్, చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి,సీతారాములు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.బాదావత్ శ్రీకాంత్,పూజ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఎంపీ రవిచంద్రను శాలువాతో సన్మానించి, గౌతమబుద్ధుడి ప్రతిమను బహూకరించి,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు



అమర్నేని రామారావు, నాయకులు విజయలక్ష్మి,ఉషా రాణి,సోమయ్య తదితరులు ఎంపీ రవిచంద్రను శాలువా కప్పి సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్ నీనో విపత్కార పరిస్థితి పై రైతులు అప్రమత్తంగా ఉండాలి

**-ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్**



**అక్షర కలం సిద్దిపేట జూలై 25:**

ఎల్ నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అనంతసాగర్ లో ఎల్నినో ప్రభావం, దానివల్ల ఏర్పడే వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ తక్కువ నీటితో పండే పంటలపై దృష్టి సారించాలన్నారు. రైతులు ఆరుతడి పంటల సాగుకు మొగ్గ చూపాలన్నారు. ఎల్నినో నేపథ్యంలో రైతులు వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించాలని, ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. భూగర్భ జలాలు తగ్గుతున్నందున బోర్లు, చెరువులపై ఆధారపడే వరి సాగును పరిమితం చేసి మొక్కజొన్న, కంది, పొద్దు తిరుగుడు వంటి తక్కువ నీటి అవసరమయ్యు పంటలను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జనార్దన్, మండల వ్యవసాయ అధికారి జయంత్ కుమార్, సర్పంచ్ పర్శరాములు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు. అనంతరం విఠలాపూర్ సర్పంచ్ దాసరి ఎల్లయ్య తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ఎల్లయ్యను ఓదార్చి మనో ధైర్యం కల్పించారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సిద్దిపేట నియోజక ఇంచార్జి పూజల హరికృష్ణ






**అక్షర కలం సిద్దిపేట జూలై 25:**

హనుమాన్ నగర్‌కు చెందిన బాగు సంతోష్ యాదవ్ ఇటీవల మనస్తాపానికి గురై మృతిచెందిన విషయం తెలిసి, స్థానిక అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ పూజల హరికృష్ణ , స్థానిక కాంగ్రెస్ నాయకులు చెందిరెడ్డి మహేష్ రెడ్డి (అంజిరెడ్డి) బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు చెందిరెడ్డి మహేష్ రెడ్డి (అంజిరెడ్డి), సి ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున బాధిత కుటుంబానికి ?5,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ఎర్ర మహేందర్,సీతా బాలు,వినోద్,బంక ఆంజనేయులు పెంబర్ల మల్లేశం,గంగి సంతోష్, శేఖర్, గురుమీత్ సింగ్, గౌతమ్, గణేష్, హరీష్, బైరి సురేష్, జితేందర్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి పోరాట ఫలితమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా:

**-టిజేఎస్ గ్రేటర్ అధ్యక్షులు ఏం నరసయ్య :**

**హైదరాబాద్ : జులై 25, ( అక్షర కలం న్యూస్):**




దేశవ్యాప్తంగా విద్యార్థులు యువకులు పెద్ద ఎత్తున చేసిన పోరాట ఫలితమే నియంతృత్వ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా అని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అభిప్రాయపడ్డారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర స్నానం చేస్తుంది ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు సాధించిన విజయమని కొనియాడారు. యువత తలుసుకుంటే ఏదైనా సాధించవచ్చు అనేదానికి నిలువెత్తు నిదర్శనం ఈ పరిణామం ఆయన పేర్కొన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామాతో జరిగిన నష్టాన్ని పూసల్లేరని దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు చనిపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడంతో పాటు రానున్న కాలంలో నీటి పరిషను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో నిర్వహించాలని కేంద్రానికి నరసయ్య డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థుల పక్షాన నిలబడి పోరాటం చేసిన దేశ యువతకు తెలంగాణ జన సమితి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తుందని ఆయన వెల్లడించారు

అక్షర కలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఆందోళనల వెనుకున్నది అధికార దాహమే!



వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని ప్రభుత్వం నుంచి ప్రకటన రాగానే నిద్రాణమై ఉన్న భారత వ్యతిరేక అదృశ్య శక్తులు ఒక్కసారిగా మేల్కొన్నాయి. ఇప్పుడు ఢిల్లీలో నెలకొన్న పరిస్థితులు, వాటి వెనకున్న కారణాలను అన్వేషిస్తే విస్తుపోయే వాస్తవాలు బయటపడుతున్నాయి. ప్రభుత్వం పట్ల వ్యతిరేకతలు, భిన్నాభిప్రాయాలు కలిగి ఉండటం సహజం. భారతదేశం వంటి ఆదర్శ ప్రజాస్వామ్య రాజ్యంలో గతంలో ఎన్నో ఆందోళనలు జరిగాయి కానీ, ఇంత విద్వేషపూరితమైన, అసాధారణమైన పరిస్థితులు చూడటం బహుశా ఇదే మొదటిసారికావచ్చు. ఇవన్నీ చూస్తుంటే దేశంలో జరుగుతున్న అసహన రాజకీయాలు రూపుమార్చుకొని, అంతమొందించే రాజకీయాలుగా రూపాంతరం చెందాయన్న విషయం తెలుస్తోంది. పక్కా ప్రణాళిక ప్రకారం విచ్ఛిన్నకర శక్తులు దేశంలో అలజడి సృష్టించడానికి ఎదురుచూస్తుండగా వచ్చిన ఈ అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని, అవి తమ దుశ్చర్యలకు రూపం కల్పించినట్టుగా ఈ ఆందోళన కనిపిస్తోంది. ఎన్నో ఏళ్లుగా అధికారం కోసం అర్రులు చాస్తూ వస్తున్న అవకాశవాద రాజకీయ నాయకులు తమ నిజస్వరూపాన్ని, ఈ దేశం పట్ల వారికున్న దురుద్దేశాన్ని, దేశ ప్రజల సంక్షేమం పట్ల వారికున్న నిర్లక్ష్య భావాన్ని నేడు బట్టబయలు చేస్తున్నారు. ఇరవై ఆరు రోజులుగా నిరాహార దీక్ష చేసిన వాంగ్‌చుక్ గత చరిత్ర కూడా దేశ వ్యతిరేక కార్యకలాపాలతోనే ముడిపడి ఉంది. చైనాకు మద్దతుగా, పీఓకేను ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా పాకిస్థాన్‌లో కలపాలని వాదించిన వ్యక్తి. పర్యావరణ కార్యకర్తగా, విద్యావేత్తగా గుర్తింపు పొందిన వాంగ్‌చుక్ చేసినవన్నీ దేశ వ్యతిరేక కార్యకలాపాలే. నిజంగా ఇది నీట్ కోసం జరిగిన ఉద్యమమే అయితే, అక్కడ నీట్ విద్యార్థులు కానీ, కనీసం వారి తల్లిదండ్రులు కానీ కనిపించలేదు. ఇప్పటివరకూ దేశంలో వందల పేపర్ లీకేజీలు జరిగాయి. అది వ్యవస్థలోని లోపాలను ప్రతిసారీ ఎత్తిచూపుతూనే ఉంది. అదీగాక, రీ--ఎగ్జామ్ జరిగి ఫలితాలు వచ్చిన తర్వాత, నిందితులను గుర్తించి అరెస్టు చేసిన తర్వాత కూడా ఆందోళనలు కొనసాగడం వెనుక వారి ఉద్దేశం ఏమిటి? అధికార దాహంతో వ్యవహరిస్తున్న శక్తులు తమ దుష్ట ఉద్దేశాలను అమలు చేయడానికి యువత బలహీనతలను అవకాశంగా మార్చుకుంటున్నాయి. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లో వలే ఇక్కడ కూడా అశాంతి సృష్టించేలా దేశద్రోహ కార్యక్రమాలు చేపట్టి, ప్రభుత్వంపై తిరుగుబాటు జరుగుతున్నట్లు చిత్రీకరించాలనే వారి కుట్ర బయటపడుతోంది. కాక్రోచ్ పార్టీ నాయకులు కొంతకాలం క్రితం జంతర్ మంతర్ వద్ద చేసిన వ్యాఖ్యలు కూడా ఇదే విషయాన్ని బహిర్గతం చేశాయి. అంతేకాకుండా, ఆందోళనల సమయంలో మహిళల పట్ల అనుచిత ప్రవర్తన, అసభ్య వ్యాఖ్యలు చేయడం, మహిళా జర్నలిస్టులను దుర్భాషలాడడం వంటి ఘటనలు ఏ ఉద్యమానికీ సమర్థనీయమైనవి కావు. ఇంటర్నెట్‌ను నిలిపివేసిన పరిస్థితుల్లో కూడా మెసేజింగ్ యాప్‌ల ద్వారా ఆందోళనలకు రూపకల్పన చేయడం, నిఘా వర్గాలకు చిక్కకుండా హింసాత్మక చర్యలను నిర్వహించడం వంటి అంశాలను కూడా గమనించాల్సిన అవసరం ఉంది. ఇది ప్రేరేపిత ఉద్యమం కాకపోతే కేవలం జంతర్ మంతర్ వద్ద ఆందోళనలకు వచ్చినవారు.. భద్రతా దళాల కన్నుగప్పి ప్రధాని నివాసంపై దాడికి యత్నించడం, ఒక్కసారిగా ప్రతిపక్ష నాయకులు ప్రధాని నివాసానికి చేరుకుని ఆందోళన చేయటం రాజకీయ కుట్ర కాక మరేమిటి? అంతకు మూడు రోజుల ముందు అమెరికా వంటి దేశం తన పౌరులకు అడ్వైజరీ జారీ చేయడం గమనించాల్సిన విషయం. ఆందోళనకారులకు అవసరమైన నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? అనే విషయాన్ని కూడా కేంద్ర నిఘా సంస్థలు పరిశీలిస్తున్నాయి. ప్రపంచంలోని కొన్ని దేశాలు తమ ఆధిపత్యాన్ని కొనసాగించడానికి భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. భారతదేశాన్ని అంతర్జాతీయంగా అస్థిరంగా చూపించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే, దేశంలో రాజకీయంగా బలపడలేని, ప్రజా మద్దతు లేని నాయకులు, 'అసహనం' పేరుతో గతంలో ఉద్యమాలు చేసినవారు, ఆపరేషన్ కగార్ ఆపి నక్సల్స్‌ను కాపాడాలని చర్చలు జరపాలన్నవారు, అవార్డులు వాపస్ ఇచ్చిన ప్రముఖులను ఇప్పుడు తమ డిమాండ్లకు మద్దతుగా నిలబెట్టే ప్రయత్నం చేయడం రాజకీయ అసహనం కాక మరేమిటి? అలాంటి రాజకీయ పార్టీలు నేటి ఆందోళనకారులకు తోడవడం వారి ఉద్దేశాలను బట్టబయలు చేసింది. అక్కడకు వచ్చిన యువత సహజంగా వచ్చినవారు కాదు; వివిధ రాజకీయ పార్టీలు పంపిన పెయిడ్ బ్యాచ్‌లుగా కనిపించారు. అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులపై కూడా దాడులు చేశారు. పోలీసులపై, సాయుధ బలగాలపై చెలరేగి, వారిని రెచ్చగొట్టి లాఠీచార్జికి ప్రేరేపించే ప్రయత్నం జరిగింది. గతంలో హైదరాబాద్‌లో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనను జాతీయ సమస్యగా చిత్రీకరించినట్లుగానే, ఇక్కడ కూడా ప్రతిపక్ష పార్టీలు అన్నీ ఒక్కటై ఆ మంటల్లో చలి కాచుకునే ప్రయత్నం చేశాయి. ఇప్పటికీ తెలంగాణలో నక్సల్ సానుభూతిపరులకు, అర్బన్ నక్సల్స్‌కు ప్రభుత్వం ప్రత్యక్షంగా ఆశ్రయం ఇస్తూ, సమయం వచ్చినప్పుడు వారిని రాజకీయ దాడులకు వాడుకుంటోంది. విదేశాల్లో పుట్టిన కాక్రోచ్ పార్టీ...

# రుక్మమ్మకు అశ్రునివాళి

**-పరామర్శించిన మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు**

**హైదరాబాద్ :అక్షర కలం**

శాసనమండలిలో ప్రభుత్వ వచ్చి పట్నం మహేందర్ రెడ్డి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిల మాతృమూర్తి పట్నం రుక్కమ్మ అంత్యక్రియలు భారీ జన సందోహం మధ్య జరిగాయి. రుక్కమ్మ ను ఉదయం 10:30 వరకు హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో గల పట్నం మహేందర్ రెడ్డి గృహంలో బంధువుల సందర్శన కోసం ఉంచి అనంతరం షాబాద్ లోని మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి గృహంలో కాసేపు షాబాద్ ప్రాంత ప్రజలకు సందర్శించే అవకాశం కల్పించి స్వగ్రామం గొల్లూరిగూడలో అంత్యక్రియలు జరిగాయి. మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, యాలాల శ్రీరామ్ రెడ్డి, డిసిసిబి అధ్యక్షుడు పట్లోళ్ల కృష్ణారెడ్డి తదితరులు పాడె మూశారు.

**-మాతృ యోగానికి గురైన పట్నం సోదరులను పలువురు పరామర్శించారు.**

మాజీ మంత్రి, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కోడంగల్ మాజీ ఎంఎల్ఏ పట్నం నరేందర్ రెడ్డి ల మాతృ మూర్తి పట్నం రుక్కమ్మ మృతి చెందిన నేపథ్యంలో బంజారాహిల్స్ లోని మహేందర్ రెడ్డి నివాసంలో దుర్గమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర బాబు లు నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరమార్శించారు.





జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పార్టీలకు అతీతంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీత రెడ్డిని, మహేందర్ రెడ్డి సోదరి పుల్ల నర్మదారెడ్డిని పలకరించారు. అలాగే మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డిని సైతం పలకరించారు. మహేందర్ రెడ్డి కుమారుడు రినీష్ రెడ్డి , నరేందర్ రెడ్డి కుమారుడు హితీష్ రెడ్డిలను సైతం ఆయన ఆప్యాయంగా పలకరించారు. అలాగే ఎంఎల్ఏలు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, ఈర్లపల్లి శంకర్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీ గడ్డం రంజీత్ రెడ్డి, ఎంఎల్సీలు ఏవీఎన్ రెడ్డి,దామోదర్ రెడ్డి మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్, మాజీ ఎంఎల్ఏ లు కేఎస్ రత్నం, కేఎల్ ఆర్, జైపాల్ యాదవ్, రంగారెడ్డి,వికారాబాద్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి,ధారాసింగ్, వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి, షాబాద్ లోని మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి గృహం నుండి అంత్యక్రియలు ప్రారంభమై స్వగ్రామం గొల్లూరు గూడ వరకు సాగాయి. మాజీ మంత్రులు సవిత ఇంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఏ. చంద్రశేఖర్, ఆయన కూతురు చంద్ర ప్రియా లతో పాటు, ఏపీ మాజీ మంత్రి బై రెడ్డి రాజశేఖర్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, మెతుకు ఆనంద్, సుధీర్ రెడ్డి, అంజయ్య యాదవ్,రాజేందర్రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి,మలిపెద్ది సుధీర్ రెడ్డి, కొప్పుల మహేశ్వర్ రెడ్డి, రాజీ కార్పొరేషన్ చైర్మన్లు వెంకటేశ్వర్ రెడ్డి ,నాగేందర్ గౌడ్, బైండ్ల విజయకుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లు షరీఫ్, మైపాల్, కొండల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, చల్ల శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు. మాజీ జెడ్పీటీసీ లు సత్యనారాయణ రెడ్డి, కాలే శ్రీకాంత్, మహిపాల్, రవి గౌడ్ తదితరులు పట్నం సోదరులను పరామర్శించారు. శోక సంద్రంలో గొల్లూరుగూడ అందరూ పెద్దమ్మగా పిలిచే రుక్కమ్మ మరణ వార్త తెలియడంతో చుట్టు పక్కల గ్రామాల్లో శోకసంద్రమైంది. గొల్లూరులతోపాటు చుట్టుపక్కల గ్రామాలు కొమరబండ, ముద్యం గూడ, బొబ్బిలిగామ తదితర గ్రామాల ప్రజలు ముఖము మరణ వార్త విని చెల్లించిపోయారు. వందలాదిమంది చుట్టుపక్కల గ్రామస్తులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లోని మేడ్చల్, వికారాబాద్ ,రంగారెడ్డి జిల్లాలతో పాటు పొరుగు మహబూబ్నగర్ జిల్లాకు చెందిన నేతలు కార్యకర్తలు, పార్టీలకతీతంగా పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం:

**-నర్వ ఎస్సై పబ్బతి రమేష్**

**-మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసుల ఆకస్మిక తనిఖీలు :**

**-జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు :**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై 25), అక్షర కలం:**

నర్వ: నర్వ మండల కేంద్రంలో మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని నర్వ ఎస్ఐ పబ్బతి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా నర్వ మండల కేంద్రంలో ఈగల్ ఫోర్స్ టీంతో కలిసి ప్రత్యేక శిక్షణ పొందిన నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలం "విక్కి" సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలు, పాన్ షాపులు, ఎరువుల దుకాణాలు అనుమానాస్పద ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టామని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారని ఎస్ఐ పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా



వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్–100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ రవి, ఈగల్ ఫోర్స్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ యాధయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మరికల్‌లో ఉపాధ్యాయ శిక్షణ ముగింపు :

**-విద్యా ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానం లక్ష్యం :**

**-కలెక్టర్ సీహెచ్ ప్రియాంక**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ((జులై 25) అక్షర కలం:**

మరికల్, జూలై 25: వచ్చే విద్యా సంవత్సరంలో నారాయణపేట జిల్లా విద్యా ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆకాంక్షించారు. శనివారం మరికల్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ సెంటర్‌లో మరికల్ మండలానికి చెందిన ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ల మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణ ఎలా జరుగుతోంది, ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారో ప్రత్యక్షంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో తాను కార్యక్రమానికి వచ్చానని తెలిపారు. వచ్చే ఏడాది జిల్లా విద్యా ఫలితాల్లో మరింత మెరుగైన స్థాయికి చేరుకొని రాష్ట్రంలో తొలి స్థానంలో నిలవాలంటే ఇప్పటి నుంచే అందరూ కలసి కృషి చేయాలని ఆమె సూచించారు. రెండు రోజుల క్రితం ధన్వాడ మండలంలోని మందిపల్లి పాఠశాలను సందర్శించిన సందర్భంగా, ఒక ఉపాధ్యాయుడు పిల్లలకు ఎంతో చక్కగా బోధించడాన్ని చూశానని కలెక్టర్ తెలిపారు. పిల్లలతో నిరంతరం సంభాషిస్తూ, పాటలు, మ్యాప్‌లు వంటి బోధనా సామగ్రిని వినియోగించి నేర్పించడం వల్ల వారు నేర్చుకున్నది మరచిపోకుండా ఉంటారని చెప్పారు. ముఖ్యంగా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమంలో ఇంగ్లీషు, గణితం వంటి ప్రాథమిక అంశాలు ఎంతో కీలకమని, వాటిపైనే భవిష్యత్తు విద్యా నిర్మాణం ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు బోధనను మరింత ఆసక్తికరంగా, విద్యార్థుల భాగస్వామ్యంతో నిర్వహించాలని ఆమె సూచించారు. పిల్లలు టీవీలో చూసిన పాటలు, సినిమాలు ఎందుకు గుర్తుంచుకుంటారంటే అవి వారి మనసులో బలంగా ముద్రపడతాయని, అదే విధంగా వీడియోలు, డిజిటల్ పాఠాలు, ఆన్‌లైన్ బోధనా వనరులను వినియోగిస్తే వారు త్వరగా అర్థం చేసుకుని ఎక్కువకాలం గుర్తుంచుకుంటారని వివరించారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా కొత్త పద్ధతులు నేర్చుకునే అవకాశం లభిస్తుందని, ప్రతిరోజూ ఒకే విధంగా కాకుండా వినూత్న బోధనా పద్ధతులు, బోధనా సామగ్రిని ఉపయోగించడం వల్ల ఉపాధ్యాయులకు కూడా సంతృప్తి కలుగుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు అదనపు శ్రద్ధ, సమయం, శక్తి కేటాయించడం అవసరమని, వారు అనేక సామాజిక, ఆర్థిక సవాళ్ల మధ్య విద్యను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాన్ని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని కలెక్టర్ అన్నారు. తల్లిదండ్రులు చెప్పిన మాటకంటే ఉపాధ్యాయులు చెప్పిన మాటనే పిల్లలు ఎక్కువగా నమ్ముతారని, ఒక విద్యార్థికి నువ్వు చేయలేవు లేదా నీకు మార్కులు రావు



అని చెప్పితే అతను అదే నిజమని నమ్మి ముందుకు సాగలేడని ఆమె గుర్తు చేశారు. తన జీవితంలో కూడా ఇలాంటి అనుభవం ఉందని చెప్పారు. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి మాట, చేసే ప్రతి పని విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని ఆమె సూచించారు. భాషలో, ప్రవర్తనలో, బోధనలో సరైన ఉదాహరణగా నిలవాలని అన్నారు. నారాయణపేట జిల్లా వెనుకబడిన ప్రాంతమైనప్పటికీ, ఇక్కడ ఎంతో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, మంచి విద్యార్థులు ఉన్నారని, అందువల్ల ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో పూర్తిగా అమలు చేస్తారని ఆశిస్తున్నానని, జిల్లా యంత్రాంగం అవసరమైన ప్రతి విషయంలో అండగా ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఎఫ్ఎల్ఎన్ సర్వేలో రాష్ట్ర స్థాయిలో జిల్లా మూడో స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులను ఆమె శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ కోటి, ఎంఈవో కరిముల్లా, ఏఎంవో విద్యాసాగర్,

అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట

# షమీని జీరో చేశారు..

## బుమ్రా లేకపోతే కప్ గెలవలేం: శ్రీకాంత్



సీనియర్ పేసర్ మహమ్మద్ షమీని విస్మరించడంపై శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి బుమ్రా ఉంటేనే భారత్‌కు ప్రపంచకప్ గెలిచే అవకాశం ఉందని వ్యాఖ్య వన్డే ఫార్మాట్‌కు యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ సరిపోడన్న మాజీ కెప్టెన్ ప్రపంచకప్ దృష్ట్యా బుమ్రా వర్క్‌లోడ్ నిర్వహణ అత్యంత కీలకమని సూచన టీమిం డియా మాజీ కెప్టెన్, ప్రముఖ కామెంటేటర్ కృష్ణమా చారి శ్రీకాంత్.. భారత జట్టు బౌలింగ్ వనరులపై, 2027 ప్రపంచకప్ సన్నాహకాలపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముఖ్యంగా సీనియర్ పేసర్ మహమ్మద్ షమీని జట్టు యాజమాన్యం పూర్తిగా విస్మరించడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. గత ప్రపంచకప్‌లో హీరోగా నిలిచిన ఆటగాడిని ఇప్పుడు అనామకుడిగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. స్టార్ స్పోర్ట్స్ నిర్వహించిన ఒక చర్చా కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. "2023 ప్రపంచకప్‌లో 24 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచిన ఆటగాడు మహమ్మద్ షమీ. అలాంటి అద్భుతమైన బౌలర్‌ను యాజమాన్యం ఇప్పుడు పూర్తిగా పక్కనపెట్టడం నాకు చాలా ఆశ్చర్యం కలిగిస్తోంది. అతడిని ఒక రకంగా ఎవరూ పట్టించుకోని వ్యక్తిగా (నోబడీ) మార్చేశారు" అని అన్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత షమీ ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడలేదని, దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా అతనికి అవకాశం ఇవ్వకపోవడం దారుణమని పేర్కొన్నాడు. అదే సమయంలో స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ప్రాముఖ్యతను శ్రీకాంత్ నొక్కిచెప్పాడు. "ప్రపంచకప్‌లో భారత్ గెలవాలంటే బుమ్రానే కీలకం. అతను జట్టులో ఉంటేనే భారత్‌కు ప్రపంచకప్ గెలిచే అవకాశం ఉంది. బుమ్రా లేకపోతే, మిగతా బౌలర్లతో ఆ ఛాన్స్ లేదు. అతను టీమిండియాకు దొరికిన ఓ అన్‌కట్ డైమండ్. ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యం" అని స్పష్టం చేశాడు. మరోవైపు యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ వన్డే ఫార్మాట్‌కు సరిపోడని శ్రీకాంత్ కుండబద్దలు కొట్టాడు. "అర్ష్‌దీప్ 50 ఓవర్ల ఆటకు సరిపోడు. బంతి స్వింగ్ అయితేనే అతని బౌలింగ్ ప్రభావవంతంగా ఉంటుంది. రెండు ఓవర్ల తర్వాత స్వింగ్ ఆగిపోతే తేలిపోతాడు. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లోనూ ఇదే చూశాం. మొదటి ఓవర్ అద్భుతంగా వేశాడు, ఆ తర్వాత బ్యాటర్లు అతడిని చితక్కొట్టారు" అని విశ్లేషించాడు. దక్షిణాఫ్రికా పిచ్‌లపై ప్రసిద్ధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్ రాణించగలరని, వారితో పాటు ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, మొహ్సిన్ ఖాన్ వంటి యువ బౌలర్లను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించాడు. గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్‌వెల్త్ గేమ్స్‌లో భారత్ తొలి మెడల్ గెలుచుకుంది. బిహార్‌కు చెందిన పారా పవర్ లిఫ్టర్ ఝూండూ కుమార్ కాంస్య పతకం సాధించారు. 72 కేజీల హెవీ వెయిట్ కేటగిరీలో మూడో స్థానంలో నిలిచారు. నైజీరియాకు చెందిన రిలువన్‌కు గోల్డ్ మెడల్, ఇంగ్లండ్‌కు చెందిన మాథ్యూకు సిల్వర్ మెడల్ వచ్చింది.

## కామన్వెల్త్ గేమ్స్‌లో ఒక్కడికే 19 పతకాలు



పురుషుల 4×100-మీటర్ల ఫ్రీస్టైల్ ఈత పోటీల్లో కాంస్యం గెలుచుకున్న దక్షిణాఫ్రికా స్విమ్మర్ చాద్ లి క్లోస్, కామన్వెల్త్ గేమ్స్‌లో అధిక పతకాలు సాధించిన పురుష అథ్లెట్‌గా నిలిచాడు. 19 పతకాలతో లి క్లోస్, ఆస్ట్రేలియాకు చెందిన ఫిల్ ఆడమ్స్, ఇంగ్లాండ్‌కు చెందిన మిక్ గౌల్ట్‌ల రికార్డులను అధిగమించాడు. 7 స్వర్ణాలు, 4 రజతాలు, 8 కాంస్యాలు ఉన్నాయి. 18 ఏళ్లకే 5 పతకాలు సాధించిన లి క్లోస్‌కు ఇవి ఐదో కామన్వెల్త్ గేమ్స్.

## బౌలర్‌గా వైభవ్ సూర్యవంశీ..!

## బౌలింగ్ కోచ్ ఆసక్తికర విషయాలు

-ప్రస్తుతానికి బ్యాటింగ్‌పైనే పూర్తి దృష్టి
-సీఓఈలో బౌలింగ్‌పై ప్రత్యేక శిక్షణ ఇస్తామన్న సునీల్ జోషి
-పురోగతి కనిపిస్తే వేగంగా బౌలర్‌గా తీర్చిదిద్దే యత్నం
-సూర్యాంశ్ షెడ్గేపై ఓర్పు అవసరమన్న జోషి
-తిలక్, అభిషేక్ కూడా బౌలింగ్ ఆప్షన్లేనని వ్యాఖ్య
-జింబాబ్వేతో తొలి టీ20లో మెరుపు అర్ధశతకంతో ఆకట్టుకున్న యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తు
-ప్రణాళికలపై తాత్కాలిక బౌలింగ్ కోచ్ సునీల్ జోషి ఆసక్తికర విషయం వెల్లడించాడు. అతణ్ని బౌలర్‌గా కూడా తీర్చిదిద్దే
-ఆలోచనలో భారత జట్టు ఉందని తెలిపాడు. ప్రస్తుతం వైభవ్ బ్యాటింగ్‌పైనే పూర్తి దృష్టి పెట్టామని, బౌలింగ్‌ను దశలవారీగా మెరుగుపరుస్తామని చెప్పాడు.



బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో అవకాశం దొరికినప్పుడల్లా వైభవ్ బౌలింగ్‌పై ప్రత్యేకంగా పని చేస్తామని జోషి తెలిపాడు. బౌలింగ్‌లో కూడా అతడు పురోగతి సాధిస్తే, ఆ నైపుణ్యాన్ని మరింత వేగంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నాడు. అలాగే యువ ఆల్‌రౌండర్ సూర్యాంశ్ షెడ్గేను హార్దిక్ పాండ్యా లేదా శివమ్ దూబేతో పోల్చవద్దని జోషి సూచించాడు. అతడు భారత జట్టులో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకునే దిశగా ఉన్నాడని, అతనిపై ఓర్పుతో నమ్మకం ఉంచాలని అన్నాడు. టీ20 జట్టులో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హర్ష్ దూబే వంటి బ్యాటర్లు కూడా అవసరమైతే బౌలింగ్ చేయగలరని జోషి చెప్పాడు. వీరితో డాట్ బంతులు ఎక్కువగా వేయడం, ప్రాథమిక అంశాలపై దృష్టి పెట్టడం వంటి విషయాలపై నిరంతరం చర్చలు జరుగుతున్నాయని వెల్లడించాడు.

## సిరీస్‌పై కన్నేసిన భారత్..

## రెండో టీ20కి ముందు ప్రత్యేక విందు



దజింబాబ్వే పర్యటనలో ఉన్న టీమిండియాకు భారత రాయబారి ఆతిథ్యం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, కోచ్ వీవీఎస్ లక్ష్మణ్‌కు ప్రత్యేక సన్మానం తొలి టీ20లో గెలిచి సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉన్న భారత్ ఇవాళ్టి మ్యాచ్ గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని లక్ష్యం జింబాబ్వే పర్యటనలో ఉన్న శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని భారత క్రికెట్ జట్టుకు హరారేలో ప్రత్యేక గౌరవం లభించింది. రెండో టీ20 మ్యాచ్‌కు ముందు జింబాబ్వేలోని భారత రాయబారి బ్రహ్మ కుమార్... టీమిండియాకు 'ఇండియా హౌస్'లో ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, తాత్కాలిక హెడ్ కోచ్ వీవీఎస్ లక్ష్మణ్‌లను ఆయన శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను బీసీసీఐ 'ఎక్స్' వేదికగా పంచుకుంది. టీ20లో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి మంచి జోష్‌లో ఉన్న జట్టుకు ఈ ఆతిథ్యం మరింత ఉత్సాహాన్నిచ్చింది. ఈ విజయంతో భారత్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో వరుసగా సిరీస్‌లు కోల్పోయి వైట్‌వాష్ ఎదుర్కొన్న టీమిండియాకు ఈ గెలుపు ఎంతో ఊరటనిచ్చింది. ముఖ్యంగా టీ20 కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం కావడం విశేషం. గత ఆరు మ్యాచ్‌లలో ఓటములు ఎదుర్కొన్న తర్వాత శ్రేయస్ కెప్టెన్సీలో జట్టు గెలుపు రుచి చూసింది. తొలి మ్యాచ్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. అతని మెరుపు ఇన్నింగ్స్ తర్వాత ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ రాణించడంతో భారత్ 126 పరుగుల లక్ష్యాన్ని 40 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. బౌలింగ్‌లోనూ భారత యువ పేసర్లు సత్తా చాటారు. 21 నెలల సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగిన మయాంక్ యాదవ్ తన వేగంతో ఆకట్టుకుని 2 వికెట్లు పడగొట్టాడు. ప్రిన్స్ యాదవ్ కూడా రెండు వికెట్లు తీయగా, అరంగేట్ర బౌలర్ అశోక్ శర్మ తన పేస్‌తో ఆకట్టుకున్నాడు. నేడు హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగే రెండో టీ20లో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భారత్ పట్టుదలగా ఉంది. ఆ తర్వాత రేపు జరిగే చివరి మ్యాచ్‌లోనూ గెలిచి 3-0తో క్లీన్‌స్వీప్ చేయాలని భావిస్తోంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# జలసిరి పథకంతో భూగర్భ జలాల పెంపు : స్టేట్ ఎస్ బి ఎం కోఆర్డినేటర్ శ్రీధర్

**అక్షర కలం : చిట్యాల**



జలసిరి పథకంతో భూగర్భ జలాల పెంపొందించొచ్చు అని తెలంగాణ స్టేట్ ఎస్ బి ఎం కోఆర్డినేటర్ శ్రీధర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా శనివారం పిట్టంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ అందే అండాలు అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ ఎస్బీఎం కోఆర్డినేటర్ శ్రీధర్ హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విబిజిరాంజీ పథకంలో భాగంగా ప్రతి చిన్నకారు రైతు తమ పొలాల్లో ఫారం పాండ్లు, నీటి కందకాలు, బోర్ వెల్ రీచార్జ్ నిర్మాణాలను ఉచితంగా చేపట్టవచ్చని తెలిపారు. ఈ నిర్మాణాలకు అయ్యే సంపూర్ణ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. వీటి వల్ల భూగర్భ జలాలు పెరగడమే కాకుండా, కరువు పరిస్థితుల్లో కూలీలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని రైతులకు, సంఘబంధం సభ్యులకు అవగాహన కల్పించారు. ?ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలి అని సూచించారు. వర్షపు నీరు, ఇంటి మురుగు నీరు రోడ్లపైకి రాకుండా ఇంకుడు గుంతల ద్వారా ఇంకింపజేయడం వల్ల గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని, వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ విభాగం ఈసీ వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్, వార్డు సభ్యులు జక్కల సీనయ్య, గ్రామ పెద్దలు అందే రాములు, కడారి వెంకటయ్య, అందే భగవంత, ఫీల్డ్ అసిస్టెంట్ బాతరాజు శోభ, వి.బి.కే. సింగిరెడ్డి శోభారాణి, మేడి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉద్యమ ఫలితమే మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా..

**-గిరిజన సంఘం జిల్లా నేత వజ్జా రామారావు**

**అక్షర కలం/ కారేపల్లి:**



నీట్ ప్రశ్నా పత్రాల లీకేజి విషయంలో కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ వైఫల్యం స్పష్టంగా ఉంది. ఈ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, యువకులు, విద్యావేత్తలు ఎంతగా కోరినా కేంద్రం పెడచెవిన పెట్టడం వల్ల పరిస్థితి చేయి దాటింది. వాంగ్ చుక్ దీక్ష విషయంలో, కాక్రోచ్ జనతాపార్టీ ప్రారంభించిన మద్దతుగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఇతర యువజన విద్యార్థి సంఘాలు సంపూర్ణ ఆందోళన లో పాల్గొని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన వైఖరి ఏమాత్రం పట్టు వీడకుండా పెట్టిన డిమాండ్ వెనక్కి తగ్గకుండా అంబేద్కర్ రాజ్యాంగ హక్కులతో భగత్ సింగ్ స్ఫూర్తితో నిలబడి కేంద్ర బీజేపీ ప్రభుత్వ మెడలు వంచిన విద్యార్థి నిరుద్యోగ యువతీ యువకుల పోరాడి సాధించిన వారికి ఖమ్మం జిల్లా గిరిజన సంఘం తరఫున విప్లవ అభినందనలు తెలియజేస్తున్నాము అందుకే యావత్ దేశం మోడీ ప్రభుత్వం మీద తిరగబడే పరిస్థితి వచ్చింది. ప్రజాగ్రహాన్ని గ్రహించే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. అనేక మంది రైతులు మరణించిన తర్వాత సాగు చట్టాలను రద్దు చేసినట్లే, అనేక మంది విద్యార్థులు నష్టపోయిన తర్వాత ధర్మేంద్రతో రాజీనామా చేయించడం మోడీ చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు డిజిటల్ విధానంలో పరీక్షలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాను. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వంలో ఉన్న వారు తామే అధికులమని గ్రహించే వైఖరిని ఇప్పటికైనా విడనాడాలి. హామీల అమలు విషయంతో పాటు, అనేక విషయాల్లో నిర్లక్ష్యం చేసిందని గిరిజన సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు ప్రకటనలో పేర్కొన్నారు

# రైతులకు యూరియా అందుబాటులో ఉంచకపోతే డీలర్ల లైసెన్సులు రద్దు:

**-చండూరు మండల వ్యవసాయ అధికారి హెచ్చరిక**

**అక్షరకలం,చండూరు**



ప్రస్తుతం చండూరు మండలంలో పత్తి పంటకు ఎరువులు వేసే కీలక సమయం కావడంతో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున లైసెన్స్ ఉన్న ప్రతి ఎరువుల డీలరు ఇతర ఎరువులతో పాటు ప్రధానంగా యూరియాను విధిగా రైతులకు అందుబాటులో ఉంచాలని చండూరు మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్ శనివారం రోజున ఫర్టిలైజర్ డీలర్లు అందరికీ నోటీసులు ఇవ్వడం జరిగింది ఒకవేళ ఏ డీలరైనా యూరియా అమ్మకం చేయలేము అని భావిస్తే తమ లైసెన్స్‌ను వెంటనే వ్యవసాయ శాఖకు సరెండర్ చేయాలని, అలా సరెండర్ చేసిన లైసెన్సులను రద్దు లేదా సస్పెన్షన్ నిమిత్తం ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు జారీ చేస్తున్న ఈ నియమాలను అతిక్రమించినా లేదా ఎరువుల విక్రయాల్లో ఎలాంటి అలసత్వం వహించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, దానికి సంబంధిత డీలర్లే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థి పోరాటానికి లొంగిన కేంద్రం

**-విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా**

**-విద్యార్థులతో పెట్టుకుంటే ఏ ప్రభుత్వమూ నిలబడదు**

**-ఎస్ఎఫ్ఐ హెచ్చరిక**

**అక్షరకలం నల్గొండ**

నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశవ్యాప్తంగా విద్యార్థులు చేసిన ఉధృత పోరాటాల విజయమని భారత విద్యార్థి ఫెడరేషన్ నల్గొండ జిల్లా నాయకులు స్పష్టం చేశారు. నీట్ లీకేజీ వ్యవహారంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల త్యాగాలకు ఈ విజయాన్ని అంకితం ఇస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ విలేకరులతో మాట్లాడుతూ... గత కొద్ది రోజులుగా నీట్ అక్రమాలపై దేశవ్యాప్తంగా విద్యార్థి లోకం చేపట్టిన పోరాటాలకు దిగివచ్చే కేంద్ర మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. "విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వమూ బతికి బట్టకట్టలేదన్న చరిత్రను విద్యార్థి లోకం మరోసారి నిరూపించింది" అని వారు పేర్కొన్నారు. నీట్ లీకేజీ కారణంగా అమరులైన విద్యార్థులకు ఈ సందర్భంగా విప్లవ జోహార్లు అర్పించారు.

**-భవిష్యత్ కార్యాచరణ...**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు, నూతన జాతీయ విద్యా విధానం కి వ్యతిరేకంగా భవిష్యత్తులో ఉద్యమాలను మరిన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై కూడా నీట్ తరహాలోనే భారీ ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అందరికీ సమానమైన విద్య, ఉపాధి అవకాశాలు లభించేంత వరకు పాలక ప్రభుత్వాలపై విద్యార్థి ఉద్యమాల దరువు ఆగదని స్పష్టం చేశారు.



?ఈ పోరాటానికి మద్దతు తెలిపిన విద్యార్థులకు, విద్యావంతులకు, మేధావులకు, సామాజిక కార్యకర్తలకు, ప్రజాతంత్రవాదులకు ఎస్ఎఫ్ఐ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, భారతదేశ పోరాట స్ఫూర్తిని నింపిన విద్యార్థి లోకానికి విప్లవ జేజేలు పలికారు.

# పీఎం శ్రీ పాఠశాలల్లో బాలికల వికాసానికి ప్రాధాన్యం

**-డీఈవో సుశీందర్ రావు**

**అక్షరకలం నల్గొండ**





పిఎంశ్రీ పాఠశాలల్లో బాలికల వికాసానికి ఉపయోగపడే కార్యక్రమాలు అమలు పరచాలని జిల్లా విద్యాధికారి పి సుశీంద్రరావు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పీఎం శ్రీ ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ సహకారంతో 43 పాఠశాలల్లో విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి దోహదపడే కార్యక్రమాలు పారదర్శకంగా జరగాలని బాలికల సమగ్ర అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. తల్లిదండ్రులు సమాజ సహకారంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పడుతున్న కార్యక్రమాలను వివరించి విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచాలని కోరారు. డిజిటల్ తరగతులు, అటల్ టింకరింగ్ ల్యాబ్లు, సైన్స్ ల్యాబ్లను విరివిగా వినియోగించి విద్యార్థులకు సాంకేతిక శాస్త్రీయ అవగాహన పెంచాలని ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాల స్థాయిలో అమలుపరిచి కార్పొరేట్ పాఠశాలలకు మించి ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలల పర్యవేక్షణ పెంచి ఉపాధ్యాయుల హాజరు మధ్యాహ్న భోజన నిర్వాహణ పై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక గణాంక అధికారి ఎం బాలాజీ నాయక్, సెక్టోరియల్ అధికారులు, కత్తుల అరుంధతి, అండెం శ్రీనివాస్ గౌడ్, ముచ్చర్ల శ్రీనివాస్, కత్తుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.o

# సహకార సంఘాలు మరింత బలోపేతం కావాలి

**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**-పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన మంత్రి**

**అక్షరకలం నల్గొండ**

నల్లగొండలోని చర్లపల్లి చేనేత సహకార సంఘం లిమిటెడ్ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చేనేత కళ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, మన అస్తిత్వానికి ప్రాణవాయువు లాంటిది. కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి నేసే అద్భుతమైన వస్త్రాలు మన రాష్ట్రానికి దేశస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చిందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, వారి జీవనోపాధి బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా వారికి అందేలా సహకార సంఘాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. చేనేత రంగ అభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్న మంత్రి, చేనేత ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం కల్పించడం, కార్మికులకు ఉపాధి అవకాశాలను విస్తరించడం, యువతను చేనేత రంగం వైపు ఆకర్షించే కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నూతన పాలకవర్గం చేనేత కార్మికుల సంక్షేమాన్ని కేంద్రబి ందువుగా చేసుకొని పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన పాలకవర్గం సమష్టి కృషితో చర్లపల్లి చేనేత సహకార సంఘం మరింత అభివృద్ధి సాధించి చేనేత కార్మికులకు ఆదర్శంగా నిలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, 14 డివిజన్ కార్పొరేటర్ బొజ్జ శంకర్, చర్లపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ముషం రవి, ఉపాధ్యక్షుడు గంజి రమేష్, కార్యదర్శి గంజి రమేష్, కోశాధికారి శేషమ్మ, డైరెక్టర్లు రాపోలు గణేష్, చిట్టిప్రోలు రమేష్, కటకం వెంకటేశ్వర్లు, గంజి వెంకమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను "సామరస్యంగా" పరిష్కరించాలి

**-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**-పలు సమస్యలపై వినతులు స్వీకరించిన మంత్రి**

**అక్షరకలం నల్గొండ**



పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా వారి సమస్యలను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్లగొండలోని క్యాంపు కార్యా లయం (ఇందిరా భవన్ )లో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి వినతలు స్వీకరించారు.వారి సమస్యలను విన్న అనంతరం మంత్రి పలువురు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. కొందరి బాధితుల సమస్యలను అక్కడికక్కడే మాట్లాడి పరిష్కరిం చారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వెళ్ళినప్పుడు వారి సమస్యలను సామరస్యంగా విని పరిష్కరించాలని సూచించారు. కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రజలను ఇబ్బందుల గురి చేస్తే సహించేది లేదన్నారు. పేద ప్రజల కోసం తాను ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.పలువురు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, ఆర్థిక సహాయం తదితర వాటికోసం మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు.

## రాజగోపాల్ రెడ్డిని విమర్శించే అర్హత సామెల్ కు లేదు

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కరంటోతు శ్రీను నాయక్**

**అక్షరకలం, చౌటుప్పల్**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని విమర్శించే అర్హత సామెల్ నీకు లేదు అని నారాయణపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీను నాయక్ విలేకరుల సమా వేశంలో అన్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదు.యావత్తు తెలంగాణ ప్రజలు ఆయన వైపు చూస్తున్నారు. కులం, మతం,ప్రాంతం అనే తేడా లేకుండా రాజ్ గోపాల్ రెడ్డి మానవత్వంతో చేస్తున్న సేవలు తెలంగాణకే ఆదర్శం.నీవు టికెట్ ఇప్పియ్యమని రాజ్ గోపాల్ రెడ్డి ఇంటి చుట్టూ తిరిగి బతిమాలుకున్న విషయం మర్చిపోయినవేమో కానీ మేం మరచిపోలేదు.రాజ్ గోపాల్ రెడ్డి సహకారం లేకపోతే నేను గెలిచేవాడినే కాదు అని నువ్వు మీడియాతో మాట్లాడింది నిజం కాదా.సాయం చేసిన మనిషి పై దుమ్మెత్తిపోస్తూ నీ నీచపు బుద్ధి చాటుకున్నావు.కోమటిరెడ్డి బ్రదర్స్ పై మందుల సామెల్ నీవు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని.. బేషరతుగా క్షమాపణ చెప్పాలి అని శ్రీను నాయక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

అక్షరకలం తెలుగు దినపత్రిక

# నల్గొండ ను స్మార్ట్ గా మారుస్తాం

**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
**-రూ.65 కోట్లతో మర్రిగూడ మోడల్ ఫ్లైఓవర్ ప్రారంభం**
**-రూ.750 కోట్లతో చేపట్టిన ఔటర్ రింగ్ రోడ్డు పనులు 50 శాతం పూర్తి**
**-రూ.300 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,**
**-రూ.290 కోట్లతో 24/7 తాగునీటి సరఫరా ప్రాజెక్టుల అమలు**
**-విద్యార్థుల పక్షాన నిలిచిన రాహుల్ గాంధీపై దాడి హేయమైన చర్య**
**-పేపర్ లీకేజీలపై కేంద్ర ప్రభుత్వనిదే నైతిక బాధ్యత**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్లగొండ నగరని తెలంగాణలోనే ఆదర్శవంతమైన మోడల్ కార్పొరేషన్‌గా, సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో నల్లగొండ అభివృద్ధికి వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తూ మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ చౌరస్తా వద్ద రూ. 65 కోట్ల వ్యయంతో నిర్మించిన మోడల్ ఫ్లైఓవర్‌ను శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజాతీయ రహదారి నుంచి నార్కట్‌పల్లి--అద్దంకి రహదారికి నేరుగా వాహనాలు ప్రయాణించేలా ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించామని తెలిపారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ఎంతో దోహదపడుతుందన్నారు. మర్రిగూడ ఫ్లైఓవర్‌ను తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీకగా తీర్చిదిద్దామని మంత్రి తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ, ఛాయా సోమేశ్వర స్వామి తదితర మహనీయుల చిత్రాలతో ఫ్లైఓవర్‌ను సుందరీకరించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధితో పాటు తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా ఈ నిర్మాణాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. రూ.750 కోట్లతో చేపట్టిన ఔటర్ రింగ్ రోడ్డు పనులు



ఇప్పటికే 50 శాతం పూర్తయ్యాయని మంత్రి వెల్లడించారు. రైల్వే ట్రాక్‌పై ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తికాగానే మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి వచ్చే మార్చి నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. మర్రిగూడ నుంచి తిప్పర్తి రోడ్డు వరకు ఆరు లైన్లతో అత్యాధునిక రహదారి నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. అమృత్ పథకం కింద రూ.300 కోట్లతో వాటర్ ట్యాంకులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అదనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో రూ. 300 కోట్ల నిధులను మంజూరు చేశారని తెలిపారు. అలాగే నల్లగొండను రాష్ట్రంలోనే తొలి 24/7 తాగునీటి సరఫరా పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రూ. 290 కోట్లతో ప్రతి ఇంటికి కృష్ణా జలాలను అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నల్లగొండ పట్టణంలో ఎక్కడా మట్టి రోడ్లు లేకుండా ప్రతి గల్లీలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి వార్డులో సుందరీకరణ పనులు, వాకింగ్ ట్రాక్‌లు, నర్సరీలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

**-పేపర్ లీకేజీలపై కేంద్రం సమాధానం చెప్పాలి....**

దేశంలో నీట్ సహా పలు పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు పదేపదే లీక్ కావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడుతున్న కేంద్ర ప్రభుత్వం దీనిపై నైతిక బాధ్యత



వహించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం అమానుషమని, విద్యార్థులకు అండగా నిలిచిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై దాడికి పాల్పడడం, వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని తీవ్రంగా ఖండించారు. దేశ యువతే తన కుటుంబమని భావించి విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీని గాయపరచడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. నీట్ సహా పలు పరీక్షల్లో చోటుచేసుకున్న అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని, బాధితులకు కేంద్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ ఆమెర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, మాజీ జెడ్పీటిసి గుమ్మల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కార్పొరేటర్లు గుమ్మల జానకి మోహన్ రెడ్డి, పెరిక స్వాతి వినాయక రాజ్, బొజ్జ శంకర్, ఆలకుంట్ల నాగరాజు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, రోడ్లు భవనాల శాఖ అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రి రాజీనామా విద్యార్థుల విజయమే

**-నీట్ పేపర్ లీకేజీపై దేశవ్యాప్త ఉద్యమానికి దిగొచ్చిన కేంద్రం**
**-నల్లగొండ కోర్టు ఆవరణలో న్యాయవాదుల విలేకరుల సమావేశం**

**అక్షరకలం నల్గొండ**

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయడం దేశంలోని విద్యార్థులు, యువత సాధించిన చారిత్రాత్మక విజయమని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది మునగాల నారాయణరావు పేర్కొన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంతో దేశ విద్యా వ్యవస్థపై తల్లిదండ్రులు, విద్యార్థులకు ఉన్న నమ్మకం తీవ్రంగా దెబ్బతిన్నదని అన్నారు. విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయడంపై శనివారం నల్లగొండ కోర్టు ఆవరణలో న్యాయవాదులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునగాల నారాయ ణరావు మాట్లాడుతూ, యువత ప్రాణాలను పణంగా పెట్టి చేసిన పోరాటానికే ప్రభుత్వం దిగివచ్చిందని, ఈ రాజీనామాతో పాలనాపరమైన తప్పిదాలు బహిర్గతమయ్యాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో పదవులు కేవలం అధికారం చలాయించడానికే కాదని, వైఫల్యాలకు జవాబుదారీతనంతో వ్యవహరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, అత్యాధునిక భద్రత మరియు స్వతంత్ర ఆడిట్ వ్యవస్థలను తక్షణమే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. యువత సహనాన్ని బలహీనతగా భావిస్తే రాబోయే రోజుల్లో నిరసనలు మరింత ఉధృతమ



వుతాయని హెచ్చరించారు. ?ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ, లీకేజీకి బాధ్యులైన ఎంతటి వారినైనా చట్టం ముందు నిలబెట్టాలని, విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమావేశంలో న్యాయ వాదులు నజీరుద్దీన్, గిరి లింగయ్య గౌడ్, పెరుమాళ్ళ శేఖర్, అన్నపూసల ఐలేష్, పందుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ న్యాయవ్యవస్థ ఆధునికీకరణ అత్యవసరం

**-నల్సార్ ఫ్యాకల్టీ డాక్టర్ డి. బాలకృష్ణ**
**-నల్లగొండలో ఆధునిక నేరాలు, న్యాయపరమైన స్పందనలు అంశంపై అవగాహన సదస్సు**

**అక్షరకలం నల్గొండ**

నేటి సమాజంలో నేరాల స్వరూపం వేగంగా మారుతుందని, సాంప్రదాయ నేరాలతో పాటు సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు,డిజిటల్ ఫ్రాడ్లు,కృత్రిమ మేధస్సు దుర్వినియోగం,డీప్‌ఫేక్‌లు, డేటా చోరీ, ఆన్‌లైన్ వేధింపులు,అంతర్జాతీయ నేరాల వంటి సవాళ్లు రోజురోజుకు పెరుగుతున్నాయని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, హైదరాబాద్ ఫ్యాకల్టీ డాక్టర్ డి.బాలకృష్ణ అన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్, బార్ అసోసియేషన్ నల్లగొండ ఆధ్వర్య ంలో సంయుక్తంగా శనివారం నల్లగొండ బార్ అసోసి యేషన్ హాల్‌లో "ఆధునిక నేరాలు మరియు క్రిమినల్ న్యాయవ్యవస్థ, నూతన సవాళ్లు, న్యాయపరమైన స్పందనలు" అంశంపై నిర్వహించిన న్యాయవాదుల అవగాహన సదస్సుకు ఐఏఎల్ జిల్లా అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి అధ్యక్షత వహించగా నల్సార్ లా యూనివర్సిటీ ఫాకల్టీ ఢ్డి బాలకృష్ణ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ, నేరాల పరిణామానికి అనుగుణంగా క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ కూడా ఆధునికీకరణ చెందాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత (బి ఎన్ ఎస్ ఎస్), భారతీయ సాక్ష్య అధినియమం (బి ఎస్ ఏ) అమల్లోకి వచ్చిన నేపథ్యంలో న్యాయవాదులు వాటి నిబంధనలను



లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ సాక్ష్యాలు,ఎలక్ట్రానిక్ రికార్డులు, మొబైల్ ఫోరెన్సిక్ విశ్లేషణ, సీసీటీవీ ఫుటేజ్, సోషల్ మీడియా ఆధారాలు,కాల్ డేటా రికార్డులు వంటి ఆధారాలు నేటి క్రిమినల్ ట్రయల్స్‌లో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ ఆధారాల సేకరణ, సంరక్షణ, న్యాయస్థానంలో వాటి ఆమోద యోగ్యతపై న్యాయవాదులకు సమగ్ర అవగాహన ఉండాలన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం ఒకవైపు నేరాల దర్యాప్తుకు సహకరిస్తున్నప్పటికీ, మరోవైపు డీప్‌ఫేక్ వీడియోలు, డిజిటల్ మోసాలు,వ్యక్తిగత గోప్యత ఉల్లంఘనలు వంటి కొత్త సవాళ్లను సృష్టిస్తోందన్నారు. అందువల్ల చట్ట అమలు సంస్థలు,న్యాయవ్యవస్థ, న్యాయవాదులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించే సామర్థ్యాన్ని పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరాల నియంత్రణలో కేవలం శిక్షలు విధించడం మాత్రమే కాకుండా, వేగవంతమైన దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, బాధితులకు న్యాయం, నిందితుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, పారదర్శక విచారణ వంటి అంశాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన న్యాయమైన విచారణ,సహజ న్యాయ సూత్రాలు, మానవ హక్కుల పరిరక్షణ క్రిమినల్ జస్టిస్




వ్యవస్థకు మూలస్తంభాలని ఆయన పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు వ్యక్తిగత స్వేచ్ఛలను కూడా సమతుల్యంగా కాపాడటమే ఆధునిక న్యాయవ్యవస్థ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయవాదులు జీవితాంతం విద్యా ర్థులుగానే ఉంటారని,చట్టాల్లో వస్తున్న మార్పులు, సుప్రీంకోర్టు, హైకోర్టుల తాజా తీర్పులు, సాంకేతిక పరిణామాలపై నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా మాత్రమే సమర్థవంతమైన న్యాయ సేవలను అందించగలరని డా.డి.బాలకృష్ణ అన్నారు. న్యాయ వాదులు కాలానుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరు చుకుంటేనే ఆధునిక నేరాలను సమర్థంగా ఎదుర్కొని, సమాజానికి న్యాయం అందిం చడంలో కీలక పాత్ర పోషించగలరని ఆయన వారన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ రాష్ట్ర నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, మునగాల నారాయణరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకవరపు సతీష్ కుమార్, కార్యదర్శి బి అశోక్ కుమార్,న్యాయవాదులు జీ.వెంకటేశ్వర్లు, జి.జవహర్ లాల్, భువనగిరి రవి, గుర్రం వెంకట్ రెడ్డి, నాంపల్లి నరసింహ, ఎన్ భీమార్జున్ రెడ్డి, నాగిరెడ్డి,పందుల సైదులు, నాంపల్లి భాగ్య,బి.వెంకటేశ్వర్లు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

అక్షరకలం తెలుగు దినపత్రిక నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పోలీసుల కళ్లుగప్పి ఖైదీ పరార్

**అక్షర కలం సిద్దిపేట జూలై 25:**



సిద్దిపేట జిల్లా కేంద్రంలో పోలీసుల అప్రమత్తత లోపమో, లేక సమయం చూసి చేసుకున్న ప్లానో కానీ.. ఓ ఖైదీ పోలీసుల కళ్లుగప్పి పరారైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకొచ్చిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.స్థానికులు మరియు పోలీసుల సమాచారం ప్రకారం.. సిద్దిపేటలోని సబ్‌జైలు /పోలీసు స్టేషన్‌కు చెందిన సిబ్బంది కొందరు ఖైదీలను సాధారణ వైద్య పరీక్షల కోసం సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రిలో పరీక్షలు అన్నీ ముగిసిన తర్వాత, ఖైదీలను తిరిగి పోలీస్ వ్యాన్ వద్దకు ఎక్కిస్తున్న సమయంలో ఓ ఖైదీ పోలీసుల నిఘా నుంచి చాకచక్యంగా తప్పించుకున్నాడు.అకస్మాత్తుగా ఖైదీ పరార్వ్వడంతో అవాక్కయిన పోలీసులు తేరుకుని చుట్టుపక్కల వెతికారు. అప్పటికీ ఫలితం లేకపోవడంతో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అప్రమత్తమై జిల్లా వ్యాప్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఆసుపత్రి పరిసరాలతో పాటు బస్టాండ్లు,, ఇతర ఏరియాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. పరారైన ఖైదీ ఎవరు? ఏ కేసులో నిందితుడు? అనే పూర్తి వివరాలు పోలీసుల అధికారిక ప్రకటన ద్వారా తెలియాల్సి ఉంది.

# జమ్మికుంట ఆసుపత్రిలో వైద్య సేవలపై బీజేపీ నాయకుల ఆకస్మిక తనిఖీ

**-డయాలసిస్ సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్**



**జమ్మికుంట, జూలై 25 ( అక్షర కలం ):**

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు అందుతున్న వైద్య సేవలను బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శనివారం పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి డయాలసిస్ సెంటర్ మంజూరు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించి నెలలు గడిచినా ఇప్పటికీ అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులోకి రాలేదని విమర్శించారు. పట్టణంలో సుమారు 70 మంది డయాలసిస్ బాధితులు హుజురాబాద్, కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లి చికిత్స పొందాల్సి వస్తోందని, దీనివల్ల పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు ఈ అంశంపై చొరవ తీసుకుని డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి కృషి చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, నిరుపేదల సమస్యలపై స్పందించడం లేదని విమర్శించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు 1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలు అందించారని, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో వైద్యులు, టెక్నీషియన్లను నియమించి 24 గంటల వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, కనుమల్ల గణపతి, కైలాసకొటి గణేష్, అడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, ఆకుల తిరుపతి, పోచయ్య, నసీరుద్దీన్, పూల్లూరి ప్రశాంత్, తుర్పాటి శంకర్, కొండాపర్తి ప్రవీణ్, ముకుంద సుధాకర్, అప్పాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**



గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేదిత చట్టం ప్రకారం ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి హెచ్చరించారు. శనివారం గద్వాలలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆమె అకస్మికంగ తనిఖీ చేశారు. సి ఈ ఏ, పిసిపిఎన్డిటి నిబంధనల అమలుపై క్షుణ్ణంగ పరిశీలన చేసి చట్టంలోని నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించా లన్నారు. ఆడ శిశువు రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాల వైద్యులు మరియు సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా అన్ని రికార్డులను, అగ్నిమాపక భద్రత ఏర్పాట్లను పరిశీలిం చారు.అలాగే సిజేరియన్ ప్రసవాల శాతాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని గైనకాలజిస్టులకు సూచించారు. ఈ పర్యటనలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసూన రాణి, ఎస్ఓ తిరుమల్ రెడ్డి, నరసయ్య, తదితరులున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# మూడు రోజుల మురిపెం.... ఏమాయే వర్షం ......

- వర్షం కోసం రైతుల ఎదురుచూపులు....





**మెదక్ /కొల్చారం జులై 25( అక్షర కలం):-**

గత మూడు నాలుగు కురిసిన వర్షంతో రైతులు నాట్లు వేసి ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అప్పో సప్పు డబ్బులు తెచ్చి వారి నాట్లు వేస్తే వేసిన వరి నాట్లు ఏశీడు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానమ్మ వానమ్మ... ఒక్కసారన్నా వచ్చి పోమ్మా... కంటి నిండా కొనుక్కు లేదమ్మా..... రైతులు కన్నీరు పెడుతున్నారు చూడమ్మా.... ఒక్కసారన్నా వచ్చి పోవమ్మా రైతుల కష్టాలు తీర్చు మాయమ్మ... అంటూ రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. కొన్ని బోర్ల వద్ద వేసిన వరి నాట్లు భూగర్భ జలాలు అడుగంటి బోర్లు నీళ్లు పోయాక వేసిన వరి నాట్లు ఎండు ముఖం పడుతున్నాయి. వర్షాకాలం వచ్చి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కూడా చెరువుకుంటలు నిండిన పాపాన పోలేదు. యాసంగి పంటల్లో పండించిన వరి ధాన్యాన్ని తడిసి ముద్ద చేసిన వర్షం వర్షాకాలం సిగన్లో వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అయ్యో దేవుడా యాసంగి పంట అట్లాయే, వర్షాకాలం పంటానన్న సరైన టైమ్ కు పంటలు పండించుకుందామంటే వర్షాలు పడక రైతులు నాన్న ఇబ్బందులు పడుతున్నాం అంటున్నారు. దేవుడు కరుణిస్తే ఎంతసేపు అంటూ రైతులు దేవుని వైపు మొక్కుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ వర్షాకాలం సీజన్ పంటలు పండుతాయా, లేక వర్షాలు పడక పంటలు ఎండిపోతాయా అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం

- ప్రపంచంలో పోటీపడే విద్య అందే దిశగా ప్రతిష్ట చర్యలు....
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....





**మెదక్, జూలై 25 ( అక్షర కలం):-**

విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు, విద్యార్థులకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. రామాయంపేట పట్టణంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను అధికారులతో కలిసి కలెక్టర్ శనివారం పరిశీలించారు. ముందుగా కలెక్టర్ మ్యాప్ ను పరిశీలిస్తూ కన్స్ట్రక్షన్ విధి విధానాలు క్షుణ్ణంగా అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణపేట పట్టణంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని వేలాది మంది విద్యార్థులు విద్య అభ్యసించే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలరూపుదిద్దుకుంటుందన్నారు. నిర్మాణ పనులలో నాణ్యతలో రాజీ లేకుండా ప్రస్తుతం ఉన్న వర్కర్ల కంటే అధికంగా వర్కర్లను ఎంగేజ్ చేసుకుని అత్యంత నాణ్యత ప్రమాణాలతో భవన నిర్మాణ పనులు వేగంగా జరిగేలా పటిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజు,(ఈ డబ్ల్యూ ఐడిసి ) విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, రామాయంపేట తాసిల్దార్ రజని, సీఎం ఓ రాజు, గణాంక అధికారి నవీన్ మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏ ఈ సఫి తదితరులు పాల్గొన్నారు.

# మూతపడిన ఆశ్రమ పాఠశాల... కబ్జాదారుల కన్ను..?

-33 ఏళ్ల విద్యాసేవకు తెర
-కబ్జాల ముప్పులో విలువైన ప్రభుత్వ స్థలం
-తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కు ప్రజల డిమాండ్





**జమ్మికుంట, జూలై25 ( అక్షర కలం ):**

ఒకప్పుడు పేద విద్యార్థులకు విద్యతో పాటు వసతి కల్పిస్తూ వేలాది మంది జీవితాలకు బాటలు వేసిన జమ్మికుంట సాంఘిక సంక్షేమ ఆశ్రమ ప్రాథమిక బాలికల పాఠశాల నేడు నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. 2023లో అడ్మిషన్లు లేక మూతపడిన ఈ పాఠశాల భవిష్యత్‌పై ఇప్పటికీ అధికారులలో, రాజకీయ నాయకులలో ఎలాంటి స్పష్టత లేకపోవడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పట్టణ నడిబొడ్డున ఉన్న విలువైన ప్రభుత్వ స్థలం ఖాళీగా ఉండడంతో కబ్జాల భయం వెంటాడుతోంది. జమ్మికుంట నూతన మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్నప్పటికీ స్థానిక కౌన్సిలర్లు ప్రతినిత్యం పాఠశాల ముందు నుంచి వెళ్తునప్పటికీ విద్యార్థుల భవిష్యత్తు కోసం అధికారులతో స్పందించిన నాధుడే కరువయ్యాడు.

**-ఏళ్ల విద్యాసేవకు ముగింపు :**

1991కు ముందు ప్రత్యేక సొసైటీ ఆధ్వర్యంలో బాలికల కోసం ఏర్పాటు చేసిన ఈ ఆశ్రమ పాఠశాల, 1991 నుంచి 2023 వరకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు హాస్టల్ సౌకర్యంతో విద్యను అందించింది. పేద, వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణను అందిస్తూ ఎన్నో కుటుంబాల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఈ విద్యాలయం, అడ్మిషన్లు తగ్గిపోవడంతో చివరకు మూతపడింది. గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగించే బదులు ఇంత విశాల మైదానం ఉన్న పాఠశాలలో కొనసాగిస్తే విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన మెరుగైన వసతులు కల్పించవచ్చని విద్యా అభిమానులు కోరుకుంటున్నారు.

**-ఆధునిక భవనం కోసం 80 లక్షలు మంజూరు :**

ఆశ్రమ పాఠశాల కోసం విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ ఆధునిక భవనం నిర్మాణం కోసం 2013లో అప్పటి కరీంనగర్ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎంపీ నిధుల నుంచి రూ.80 లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అయితే నిర్మాణం మాత్రం ఈ ప్రదేశం లో ఎక్కడ జరుగలేదు. దింతో భవనం శిథిలావస్థలోనే నిలిచిపోయింది. సరైన మౌలిక వసతులు లేకపోవడం కూడా అడ్మిషన్లు తగ్గడానికి కారణమైందని మాజీ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ప్రస్తుత మండల విద్యాధికారిని హేమలతని ఆశ్రమ పాఠశాల పై వివరణ కోరగా 2023లో మూతపడిందని పాఠశాలకు గతంలో మంజూరైన 80లక్షల నిధుల గురించి తమకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.. భవిష్యత్తులో పాఠశాల పున ప్రారంభించాలంటే జిల్లా విద్యాధికారి మంత్రుల సహాయంతో మళ్లీ పాఠశాల పున ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు.

**-గతం లో కబ్జాకు గురైన పాఠశాల స్థలం :**

సాంఘిక సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలకు ఒకప్పుడు సుమారు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాఠశాల స్థలం ప్రస్తుతం ఎకరన్నరకు కుదించుకుపోయిందని స్థానికులు చెబుతున్నారు. గతంలో ప్రభుత్వ భూమిలో కొంత భాగాన్ని కబ్జాదారులు ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్న వారు ఉండగా, మరికొందరు ఆ స్థలాలను విక్రయించి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయినట్లు సమాచారం. మిగిలిన భూమి కూడా ఖాళీగా ఉండడంతో మరిన్ని కబ్జాలు జరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. పాఠశాలలో పనిచేసిన ముగ్గురు ఉపాధ్యాయుల్లో ఒకరు పదవీ విరమణ చేయగా, మరొకరు సాంఘిక సంక్షేమ కార్యాలయంలో, ఇంకొకరు కరీంనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పాఠశాల మూతపడిన తర్వాత ఆ ప్రాంగణం పూర్తిగా నిరుపయోగంగా మారింది.

**- తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మించాలి :**

జమ్మికుంట నూతన మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఈ విలువైన ప్రభుత్వ స్థలాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ నియోజకవర్గానికి సంబంధించి ఈ ఆశ్రమ పాఠశాల స్థలంలో నిర్మించినట్లయితే నియోజకవర్గ విద్యార్థులకు అందరికీ రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుంది. దీనిపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్, నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చొరవ తీసుకొని జమ్మికుంట పట్టణానికి ప్రభుత్వ తెలంగాణ పబ్లిక్ స్కూల్ వచ్చేలా కృషి చేయాలని విద్యా అభిమానులు , విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ప్రభుత్వ భూమి పరిరక్షించబడటంతో పాటు నియోజకవర్గ ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ స్థలంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని ప్రజా అవసరాలకు వినియోగించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జిల్లాలో మై భారత్ నమోదు కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో విజయవంతం చేయాలి

**అక్షరకలం :రంగారెడ్డి**

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయం ప్రతిపత్తి సంస్థ మై భారత్ (మేరా యువ భారత్) చేపట్టిన ఇంటెన్సివ్ మై భారత్ రిజిస్ట్రేషన్ ఠ అవగాహన కార్యక్రమాన్ని జిల్లాలో మిషన్ మోడ్‌లో అమలు చేసి లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. కిరణ్మయి కొప్పిశెట్టి, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. కిరణ్మయి కొప్పిశెట్టి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అడ్వైజరీ కమిటీ (ణాూజ), జిల్లా సమన్వయ కమిటీ (ణూజ) సమావేశాల్లో జిల్లాకు నిర్దేశించిన 80,251 మంది యువత మై భారత్ పోర్టల్‌లో నమోదు లక్ష్య సాధనపై సమగ్రంగా సమీక్షించి, శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ సందర్భంగా మై భారత్ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్, జిల్లా అడ్వైజరీ కమిటీ సభ్య కార్యదర్శి శ్రీమతి బి. స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుత్కర్ మాట్లాడుతూ, యువతలో స్వచ్ఛంద సేవా భావం, నాయకత్వ నైపుణ్యాలు, సామాజిక బాధ్యత, పౌర చైతన్యాన్ని పెంపొందించేందుకు మై భారత్ వేదికగా పని చేస్తోందని తెలిపారు. జిల్లాకు కేటాయించిన 80,251 మంది యువత నమోదు లక్ష్యాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.






అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, యువజన సంఘాలు, స్వయం సహాయక సంఘాలు తదితర సంస్థల సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, పాఠశాలలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి అర్హత కలిగిన యువత మై భారత్ పోర్టల్‌లో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖలు వెంటనే నోడల్ అధికారులను నియమించి, నమోదు పురోగతిని ప్రతిరోజూ సమీక్షించాలని, జిల్లా మై భారత్ కార్యాలయంతో నిరంతర సమన్వయం కొనసాగించాలని ఆమె సూచించారు. జిల్లా లక్ష్యాన్ని సాధించడంలో అన్ని శాఖల సమిష్టి కృషి కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి (ూజజుూ) కృష్ణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. డి. స్వర్ణకుమారి, జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకురాలు ఎస్.రాధాలలిత, జిల్లా పౌర సంబంధాల అధికారి బి.బాలేశ్వరి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జె.రామారావు, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు డా.ఎస్.రమేష్, డా.ఎ.రచన, డా. చింతల రాకేష్ భవాని, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు వి.పాండు, ఖజాంచీ రాఘవరెడ్డి, జిల్లా పర్యాటక అధికారి ఎస్.ప్రభాకర్, జిల్లా ఉపాధి అధికారి జి.జయశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంక్య నాయక్, జిల్లా పంచాయతీ అధికారి వి. సురేష్ మోహన్, మై భారత్ ప్రతినిధులు శ్రీశైలం యాదవ్, శివకుమార్, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 27, 28, 29 తేదీలలో అన్ని మండలాల రైతు వేదికల్లో విత్తన మేళాలు

**అక్షర కలం :రంగారెడ్డి**



ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలు, కూరగాయల సాగు వైపు మొగ్గు చూపేలా వ్యవ సాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా, మండల స్థాయిల్లో రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించి, కంటింజెన్సీ ప్రణాళికను రూపొందించింది. ఈ ప్రణాళికలో భాగంగా జిల్లాలోని 24 మండలాల పరిధిలో ఉన్న రైతు వేదికలలో రైతులకు అవసరమైన ఆరుతడి పంటల విత్తనాలను అందుబాటులో ఉంచింది. ముఖ్యంగా కంది, పెసర, ఆముదం, సజ్జలు, ప్రొద్దుతిరుగుడు వంటి పంటలతో పాటు వివిధ రకాల కూరగాయల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయి. రైతులు తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలను సులభంగా కొనుగోలు చేసుకునేందుకు జూలై 27, 28, 29 తేదీలలో జిల్లాలోని అన్ని మండలాల రైతు వేదికలలో విత్తన మేళాలు నిర్వహించబడతాయి. అందువల్ల జిల్లాలోని రైతులు ఈ విత్తన మేళాలకు పెద్ద సంఖ్యలో హాజరై, తమ ప్రాంత పరిస్థితులకు అనుకూలమైన పంటల విత్తనాలను కొనుగోలు చేసి, ప్రభుత్వ సూచనల మేరకు ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి, రంగారెడ్డి జిల్లా ఒక ప్రకటనలో తెలిపారు

# తొలి ఏకాదశి వేళ రంగనాయక స్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**మహబూబ్నగర్. జూలై 25 జడ్చర్ల. అక్షర కలం :**

జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆకాంక్షించారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని రంగనాయక స్వామి గుట్టపై కొలువుదీరిన స్వామివారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు భక్తులు, ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జడ్చర్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్టుదల.. స్వయంకృషికి ప్రతీక ఏకలవ్యుడు

**-యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి**

**-ఏకలవ్య మహారాజ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు**

**-తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్**

**మహబూబ్‌నగర్. జూలై 25.**

అక్షర కలం : ఏకలవ్య మహారాజ్ జీవితం పట్టుదల, ఆత్మవిశ్వాసం, స్వయంకృషి, అంకితభావానికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. ఏకలవ్య మహారాజ్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ సమాజానికి, భారత సమాజానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో ఉన్న ఏకలవ్య మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ.. ఏకలవ్యుడు భావితరాలకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. గూడెంలో జన్మించిన ఆయన నాటి సామాజిక అసమానతలు, వివక్ష, అణచివేత, నిర్బంధాలను ఎదుర్కొంటూనే తనలోని ప్రతిభను గుర్తించి, పట్టుదలతో విలువిద్యను అభ్యసించి అత్యుత్తమ ధనుర్ధారిగా ఎదిగారని కొనియాడారు. ద్రోణాచార్యుడు శిష్యరికం నిరాకరించినప్పటికీ, ఆయన్నే గురువుగా భావించి మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, స్వయంకృషితో విలువిద్యలో ప్రావీణ్యం సంపాదించడం ఏకలవ్యుడి అంకితభావానికి నిదర్శనమన్నారు. ఏకలవ్యుడి జీవితాన్ని కేవలం గురుదక్షిణగా బొటనవేలు సమర్పించిన ఘటనకే పరిమితం చేయకూడదని, ఆయన జీవితం వెనుక ఉన్న పట్టుదల, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, లక్ష్యసాధన, సమానత్వం కోసం సాగిన పోరాటాన్ని నేటి సమాజం గుర్తించాలని అన్నారు. అవకాశాలు లేకపోయినా స్వయంకృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఏకలవ్యుడి జీవితం చాటిచెబుతోందన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు నాణ్యమైన విద్య, మెరుగైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటైన ఏకలవ్య పాఠశాలలు ఆయన ఆశయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత ఏకలవ్యుడి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్వయంకృషి, క్రమశిక్షణ,



అంకితభావంతో తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టుదల, ఆత్మవిశ్వాసం, స్వయంకృషి ఉన్న వ్యక్తికి అసాధ్యం అనేది ఏదీ లేదని, అందుకు ఏకలవ్యుడే గొప్ప ఉదాహరణ అని ఒబేదుల్లా కొత్వాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మహబూబ్‌నగర్ నగర మేయర్ గుమ్మల్ మమత, మార్కెట్ కమిటీ చైర్మన్ బి. అనిత మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్లు ఉమెర్ కొత్వాల్, ప్రవీణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పసుల రాజు, ఎరుకల సంఘం నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రిషి హై స్కూల్‌లో తొలి ఏకాదశి సందర్భంగా ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం :



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,**

**(జులై,25) అక్షర కలం:**

మరికల్: తొలి ఏకాదశి ఉత్సవాన్ని పురస్కరించుకుని రిషి హై స్కూల్‌లో నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడమే పాఠశాల యాజమాన్యం లక్ష్యమన్నారు. పాఠశాల కారస్పాండెంట్ రమేష్ శెట్టి మాట్లాడుతూ, నేటి పోటీభరిత ప్రపంచంలో కంప్యూటర్ విద్య ప్రతి విద్యార్థికి అవసరమైందని, చిన్న వయస్సుల నుంచే సాంకేతిక అవగాహన పెంచడానికి పాఠశాల కట్టుబడి ఉంటుందని చెప్పారు. భవిష్యత్తులో విద్యార్థులు సాంకేతిక రంగంలో ముందుండేందుకు అవసరమైన అన్ని వసతులను పాఠశాల అందిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కూడా నిర్వహించారు. టీచర్ ట్రైనర్లు శ్రీమతి విజయలక్ష్మి మరియు టి.ఎల్. వెంకటేశ్వర్ ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటర్ ఆధారిత బోధనపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుజిష్, ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, రాకేష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు కూడా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల అభివృద్ధిలో ఇది మరో మైలురాయిగా నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు.

# రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం....

**-అదనపు కలెక్టర్ నగేష్....**

**మెదక్, జూలై 25 (అక్షర కలం):-**

ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శనివారం జిల్లాలోని మాసాయిపేట మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి ఏడి ల్యాండ్ సర్వే కిషన్ ,మండల తహసిల్దార్ తో కలిసి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల సర్వే, రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు



తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు,



మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. అనంతరం పోతంశెట్టిపల్లి గ్రామంలో చెరువు సి ఖశీ భూమిని అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, మాసాయిపేట తాసిల్దార్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సుభిక్షం కోసం కొండగట్టు అంజన్నను ప్రార్థించిన

**-ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**-వర్షాలు కురిసి రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలి**

**-రాష్ట్ర ప్రజల సంక్షేమం, సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు**

**జగిత్యాల, కొండగట్టు, జూలై - 25 (అక్షర కలం)**



తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా పర్యటనలో భాగంగా కొండగట్టు హరిత హోటల్‌కు చేరుకున్న చైర్మన్‌కు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తదుపరి కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్న చైర్మన్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా స్వాగతం పలికి ఆశీర్వచనం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా లిఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పండించిన పంటలు బాగా పండాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు దీక్షలు తీసుకుని కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకోవడం ఈ క్షేత్రం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత, డీఎస్పీ రాములు , ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు, ప్రవీణ్, నీలాదేవి, రాంబాబు, శంకర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కిషోర్, డి.పి.ఆర్.ఆర్. వి.శ్రీధర్, తాశీల్దార్, ఈఓ అంజనా రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు,ఆలయ అధికారులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**-ప్రతి బుధవారం గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు**

**-మోసం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలి**

**-గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే నగదు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువ**

**-జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్**

**మహబూబ్‌నగర్ జూలై 25 అక్షర కలం :**

సైబర్ నేరాల నియంత్రణకు జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ తెలిపారు. డీజీపీ సి.వి.ఆనంద్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రతి బుధవారం గ్రామాలు, వార్డులు, కాలనీలు, వీధుల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ మోసానికి గురైన బాధితులు వెంటనే స్పందించి 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో పాటు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం డీఎస్పీలు, సీఐలు, సైబర్ క్రైమ్ అధికారులు, ఐటీ సెల్ సిబ్బంది, సైబర్ వారియర్స్‌తో ఎస్పీ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పద్ధతిని అనుసరిస్తూ ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రతి పోలీసు అధికారి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**-గోల్డెన్ అవర్ కీలకం**



సైబర్ మోసానికి గురైన సమయంలో బాధితులు అప్రమత్తంగా వ్యవహరించడం అత్యంత కీలకమని ఎస్పీ తెలిపారు. మోసం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో పాటు ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే మోసపోయిన నగదును సంబంధిత ఖాతాల్లో నిలిపివేసే అవకాశం ఉంటుందని చెప్పారు. సమయానికి స్పందించినప్పుడు నగదును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా విస్తృతంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

**-కొత్త కొత్త మార్గాల్లో మోసాలు**

డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరింపులు, నకిలీ పోలీసు, సీబీఐ, న్యాయస్థాన అధికారులుగా పరిచయం చేసుకోవడం, కేవైసీ అప్‌డేట్, బ్యాంకు ఖాతా నిలిపివేత పేరుతో మోసాలు, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వసూళ్లు, పెట్టుబడులు, ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, రుణ యాప్‌లు, సామాజిక మాధ్యమ ఖాతాల హ్యాకింగ్, క్యూఆర్ కోడ్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, గిఫ్ట్, లాటరీ పేరుతో మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు వంటి అనేక విధాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని ఎస్పీ వివరించారు.దతెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని, అనుమానాస్పద లింకులను తెరవకూడదని సూచించారు. ఓటీపీ, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం, సీవీవీ వంటి రహస్య సమాచారాన్ని ఎవరికీ చెప్పవద్దని ప్రజలకు సూచించారు. ఎలాంటి సైబర్ మోసానికి గురైనా ఆలస్యం చేయకుండా వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లోనూ వివరాలు నమోదు చేయాలని కోరారు. జిల్లాలోని ప్రతి ఒక్కరికీ సైబర్ నేరాలపై అవగాహన కల్పించి అప్రమత్తం చేయడం పోలీసు శాఖ బాధ్యత అని ఎస్పీ తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే సైబర్ నేరాలను సమర్థంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బీ.రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరికుమార్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్, రూరల్ సీఐ గాంధీనాయక్, జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ మహేష్, భూత్పూర్ సీఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మొతిరాం, సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రావణ్‌కుమార్, ఐటీ సెల్ ఎస్ఐలు రాఘవేందర్, రవి, ఐటీ సెల్ సిబ్బంది, డీఫోర్స్ అధికారులు, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

### బిజెపి పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా తడుపునూరి వెంకటేశం నియామకం

**అక్షర కలం సిద్దిపేట, జూలై 25:**



ఇటీవల బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన తోడుపునూరి వెంకటేశంజిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తో కలిసి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించిన పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ కి మరియు ఎంపీ రఘునందన్ రావు కి వెంకటేశం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, అలాగే సిద్దిపేట జిల్లాలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తానని వెంకటేశం పేర్కొన్నారు.ఈ మర్యాదపూర్వక సమావేశంలో పార్టీ అభివృద్ధి, రాబోయే కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# శివ్వారం గ్రామంలో గోదావరి పైపులైన్‌ను ఎవరూ వినియోగించరాదు

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 25:**


జిల్లాలోని జైపూర్ మండలం శివ్వారం గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి సరఫరా కోసం గోదావరి నది నుండి ఏర్పాటు చేసిన పైపులైన్‌ను ఎవరు వినియోగించరాదని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. పైప్ లైన్ ను గ్రామ సర్పంచ్ అక్రమంగా వేలం వేశారనే ఫిర్యాదులు అందిన నేపథ్యంలో శనివారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, గ్రామీణ నీటి సరఫరా శాఖ (మిషన్ భగీరథ) ఈఈ వెంకటేశ్వర్, డిప్యూటీ ఈఈ కిరణ్ లతో కలిసి విచారణలో భాగంగా గ్రామపంచాయతీని సందర్శించి గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన పైపులైన్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను అనధికారికంగా వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఈ పైపులైన్‌ను వినియోగించినట్లయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఇట్టి పైప్ లైన్ ను ఎవరు వినియోగించరాదని తెలుపగా గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా స్పందిస్తూ ఇకపై ఎవరూ ఈ పైపులైన్‌ను ఉపయోగించరాదని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎఈ ఎన్ రాజమల్లయ్య, శివ్వారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సృజన, సర్పంచ్ అంజన్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్ద చల్లా విశ్వంబర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయం: ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**-విద్యార్థి శక్తి ముందు నిరంకుశత్వం లొంగాల్సిందేనని ఉద్ఘాటన**

**-లక్షలాది మంది భవిష్యత్తుతో ఆడుకున్న కేంద్రానికి చెంపపెట్టు**

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో :**



ఖమ్మం:?కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ప్రజాస్వామ్యానికి దక్కిన గొప్ప విజయమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థి శక్తి ముందు నిరంకుశత్వం తప్పకుండా లొంగాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు, భవిష్యత్తుతో ఆడుకున్న కార్పొరేట్-కాషాయ సర్కారుకు ఈ పరిణామం ఒక బలమైన చెంపపెట్టు అని ఆయన విమర్శించారు. ఈ సువర్ణాక్షర విజయం దేశవ్యాప్తంగా ఉన్న పోరాట శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని పేర్కొంటూ శనివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

# బాధిత కుటుంబానికి క్వింటల్ బియ్యం అందజేత



**వీణవంక, జూలై25 ( అక్షర కలం ) :**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన శ్రీరాం ఐలయ్య కుటుంబాన్ని శనివారం 'యువశక్తి యూత్' సభ్యులు పరామర్శించి ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.. తమ వంతు సహాయంగా యూత్ తరఫున క్వింటల్ బియ్యాన్ని అందజేశారు. ఐలయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమంగానిర్మించిన బహుళఅంతస్తుల భవనం వారిపై చర్యలు తీసుకోవాలని.

**-దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి.**

**అక్షర కలం / భద్రాచలం**



భద్రాచలంపట్టణంలోగ్రామపంచాయతీ కార్యాలయం నుండి జి ప్లస్ టు నివాస అనుమతులు తీసుకొని అనుమతులు పూర్తిగా ఉల్లంఘించి జి ప్లస్ ఫైవ్ వ్యాపారసవ దాయాన్ని నిర్మించారని, ఆభవనంలో చట్టవిరుద్ధంగా "జీవి మాల్ "అనే వాణిజ్య ంస్థను ప్రారంభించాలని ప్రయత్నిస్తున్నారని ఈచట్టవ్యతిరేక కార్యక్రమాలను అడ్డుకోవాలని ఈరోజు దళిత సంక్షే మసంఘం వ్యవస్థాపకఅధ్యక్షులు ముద్దా.పిచ్చయ్య, ఆధ్వర్యంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి హెచ్ డేవిడ్ రాజుకి, భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భద్రాచలం పట్టణంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు రోడ్డులోగ్రామపంచాయతీ నుండి తీసుకున్న అనుమతులను ఉల్లంఘించి నిర్మించబడిన భవనం నిర్మాణంలోతీ వ్రనిబంధనలఉల్లంఘనలు జరిగాయని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా. పిచ్చయ్య,ఆరోపించారు. మొదటG నివాసభవనానికి అనుమతి తీసుకొని, అనంతరంG అంతస్తుల భారీ వాణిజ్యభవనం నిర్మించినట్లు ఆరోపించారు. అంతేకాకుండా నివాస భవన అనుమతినిఇరువు రువ్యక్తులు విడివిడిగా అనుమ తులు తీసుకొని ఒకే భవనం కింద నిర్మించి తీసుకున్న అనుమతుల నుఉల్లంఘించి ,ప్రస్తుతం కమర్షియల్. మాల్‌గా మార్చటానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఇది తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-- 2018,సెక్షన్-114,నిబంధనలకు విరుద్ధమనితెలిపారు. ప్రజలప్రాణాలకు ప్రమాదంకలి గించేఅక్ర మనిం ్మాణాలను ఉపేక్షించరాదని,గతంలో భద్రాచలంలో అక్రమ నిర్మాణం కూలి కార్మికులు ప్రాణాలుకోల్పో యినఘటనలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.భద్రా చలంలోతీసుకున్న అనుమతులను ఉల్లంఘించి బహుళఅ ంతస్తులు భవనాలు నిర్మించిన వారిపై స్వతంత్ర సాంకేతిక కమిటీ తోవిచారణ నిర్వహించి, సంబంధిత అధికారుల బాధ్యతను నిర్ధారించి, అక్రమని ర్మాణాలపై చట్టపరమైనచర్యలు తీసు కోవాలని ప్రభుత్వాన్ని కోరారు.అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనాలను వాణిజ్య వ్యాపారాలను నిర్వహించాలనుకునే వారికి గ్రామ పంచాయతీ ట్రేడ్ లైసెన్స్, కంప్లీషన్. సర్టిఫి ికెట్,ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ఇవ్వరాదని కోరారు. భద్రాచ లంలో అక్రమ భవనాలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే ఉన్నతన్యాయస్థానాన్ని, పంచాయ తీరాజ్ కమిషనర్ కి,గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కి,మానవ హక్కుల సంఘానికి,లోక్ యుక్త లో ఫిర్యాదు చేస్తామని ఈసందర్భంగా తెలియజేస్తు న్నాము.

# సీపీ కనెక్ట్' చొరవలో భాగంగా ప్రతిభ కనబరిచిన 07 మంది పోలీసు సిబ్బందిని అభినందించిన సీపీ రష్మి పెరుమాళ్, ఐపిఎస్

**అక్షర కలం సిద్దిపేట జూలై 25:**




శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన సీపీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐ పి స్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 07 మంది పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కమిషనరేట్ కార్యాలయంలో వారికి ప్రశంసా పత్రాలు మరియు ప్రత్యేక కిట్లను అందజేశారు. అనంతరం సీపీ వారితో ముచ్చటించారు. గత వారం రోజులుగా విధినిర్వహణలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన క్రింది పోలీసు సిబ్బందిని సీపీ కొనియాడారు: ప్రజ్ఞాపూర్ ఆర్‌టిసి బస్టాండ్ వద్ద రాత్రి వేళల్లో గస్తీ నిర్వహిస్తుండగా, కానిస్టేబుళ్లు ఎస్. కృష్ణ, వి. రమేష్ ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో నిద్రపోతుండటాన్ని గమనించారు. వెంటనే అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, క్రైమ్ పార్టీ కానిస్టేబుల్ ఎమ్. నరేందర్ సహాయంతో వేలిముద్రల పరికరం ద్వారా తనిఖీ చేశారు. సదరు వ్యక్తి పాత నేరస్థుడిగా తేలింది. నిందితుడిని విచారించగా, తిరుమలగిరి బస్టాండ్ పరిధిలో అతను దొంగిలించిన ఒక స్కూటీని రికవరీ చేశారు. రాత్రి వేళల్లో గస్తీ నిర్వహిస్తుండగా, మార్కూక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ యోనస్ అహ్మద్ అలీ, కానిస్టేబుళ్లు కిషోర్ కుమార్, ఉపేందర్ రెడ్డి, హోంగార్డ్ వేణు లతో కలిసి కరకపట్ల వద్ద రాత్రిపూట వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ఒక అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో దొంగిలించబడిన 5 సబ్‌మెర్సిబుల్ పంప్ మోటార్లు లభ్యమయ్యాయి. సదరు దొంగిలించబడిన సొత్తుతో పాటు వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉంటూ, సాంకేతికతను ఉపయోగించి పాత నేరస్థులను పట్టుకోవడం, దొంగతనాలకు అడ్డుకట్ట వేయడం అభినందనీయం. ఇదే నిబద్ధతతో సిబ్బంది అంతా పనిచేసి కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు కృషి చేయాలనీ సిబ్బందికి సూచించారు. ప్రజలకు సమర్థవంతంగా సేవ చేయడానికి 'సీపీ కనెక్ట్' చొరవ ద్వారా మరింత బలమైన, సమైక్య మరియు స్పందించే బృందాన్ని నిర్మించడానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని సిపి రష్మీ పెరుమాళ్ తెలిపారు.

# నల్సా పథకాలపై, చిన్నారులపై నేరాల నివారణపై జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు

**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**




జాతీయ న్యాయ సేవా సంస్థ నల్సా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, చిన్నారులపై జరుగుతున్న నేరాలను నివారించడం, బాలల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై జిల్లా న్యాయ సేవా సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో మూడు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మొదటి కార్యక్రమం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, గద్వాలలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ వి. రాజేందర్ ముఖ్య వక్తగా పాల్గొని నల్సా పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని వివరించారు. చిన్నారులపై జరిగే నేరాలను అరికట్టడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే బాలల హక్కులు, పోక్సో చట్టం, సైబర్ భద్రత, చట్టపరమైన రక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.కృష్ణ గారు, డీసీపీవో శ్రీ నరసింహులు, చైల్డ్‌లైన్ బృందం సభ్యులు, భరోసా కేంద్రం బృందం, సఖి కేంద్రం బృందం, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అదే రోజు ఘట్టు మండలంలోని రెసిడెన్షియల్ స్కూల్ మరియు మాచర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా ఇదే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ శ్రీ బి. శ్రీనివాసులు, శ్రీ బి. లక్ష్మణ స్వామి మాట్లాడుతూ నల్సా పథకాల ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందే విధానం, మహిళలు, పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అందుబాటులో ఉన్న న్యాయ సహాయం గురించి వివరించారు. చిన్నారులపై నేరాల నివారణ, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియో గించుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సునంద బాలల సంక్షేమం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, విద్యార్థుల భద్రత మరియు హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో గట్టు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి శోభారాణి, సర్పంచ్ శ్రీ నాగరాజు, డీసీపీవో శ్రీ నరసింహులు, చైల్డ్‌లైన్ బృంద సభ్యులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మాచర్ల కార్యక్రమశీలో మాచెర్ల స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీ. కె. వెంకటేశ్వర్లు సర్పంచ్ వజ్రమ్మ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, నల్సా పథకాల ద్వారా సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలు అందించడం, మహిళలు, చిన్నారుల హక్కులను పరిరక్షించడం, న్యాయ అవగాహనను గ్రామీణ స్థాయికి విస్తరించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు తమ హక్కులను తెలుసుకొని, చట్టాలను గౌరవిస్తూ, సమాజంలో నేరాల నివారణకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు

# తెలకపల్లి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్

**-అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి**

**నాగర్ కర్నూల్ అక్షర కలం ప్రతినిధి:**

ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ వైద్యులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రభుత్వ వైద్యులను ఆదేశించారు. శనివారం ఉదయం నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ (పీహెచ్‌సీ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల తీరును, వైద్యులు, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్,రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య అధికారులకు కలెక్టర్ సూచించారు. తనిఖీలో భాగంగా ముందుగా పీహెచ్‌సీలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించిన కలెక్టర్, విధుల్లో అందరూ సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షల వివరాలు, నమూనాల సేకరణ, పరీక్షల నమోదు, ఫలితాల విడుదల ప్రక్రియపై ఆరా తీశారు. పరీక్షల నివేదికలు సకాలంలో రోగులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందుల నిల్వలను కూడా కలెక్టర్ పరిశీలించారు. సాధారణ రోగాలకు అవసరమైన మందులతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే కుక్క కాటు, పాము కాటు చికిత్సకు సంబంధించిన మందులు తగినంత నిల్వలో ఉన్నాయా లేదా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యంతవసర పరిస్థితుల్లో అవసరమయ్యే ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, మందుల కొరత



తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**-పీహెచ్‌సీకి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం వైద్యుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు.**

చికిత్సతో పాటు రోగుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా పరిశీలించి అవసరమైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్య పరీక్షలు, చికిత్స, మందులు అందేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు ఈ సందర్భంగా ఆయుష్ విభాగం వైద్యుడికి ప్రత్యేక సూచనలు చేసిన కలెక్టర్, ప్రజల్లో ఆరోగ్యకర జీవనశైలిపై మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోజువారీ ఆహారపు అలవాట్లు, పోషకాహారం, వ్యాయామం, యోగా, మానసిక ఆరోగ్య పరిరక్షణ, జీవనశైలి సంబంధిత జాగ్రత్తలపై ప్రతి రోగికి అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని ప్రజలకు వివరించాలని చెప్పారు. ప్రజా ఆరోగ్య విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని కలెక్టర్ వైద్య సిబ్బందిని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచే విధంగా సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని



బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందన వేగంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు అవసరమైన అన్ని సేవలు ఒకేచోట అందేలా సమర్థవంతమైన వ్యవస్థను కొనసాగించాలని సూచించారు. అలాగే పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న రోగుల్లో ఎవరైనా మెరుగైన వైద్య సేవలు అవసరమైన సందర్భంలో ఏ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారనే వివరాలను కూడా కలెక్టర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ జర్నల్ ఆసుపత్రికి మైరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వైద్యులు కలెక్టర్ చెప్పారు. రిఫరల్ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, రోగులు అనవసరంగా ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగి సంతృప్తిగా తిరిగి వెళ్లేలా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు అందుబాటులో ఉండి అంకితభావంతో విధులు నిర్వర్తించాలని వైద్యులు, సిబ్బందికి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తెలకపల్లి మండల స్థాయి అధికారులు వైద్యులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రామస్థాయిలో జలసిరి కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా చేపట్టాలి

**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ప్రతి ఇంటా ఇంకుడు గుంత... ప్రతి గ్రామం జలసిరి గ్రామంగా మారాలి. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ కుటుంబాలకు 100 శాతం ఉపాధి పనులు కల్పించాలి వన మహోత్సవంలో ప్రజల భాగస్వామ్యంతో భారీగా మొక్కలు నాటాలి. ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలి. జలసిరి,వీబీ--జీ రామ్,వన మహోత్సవం వంటి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమంలా అమలు చేసి గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క), సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఉన్నతాధికారులతో కలిసి జల సిరి,వీబీ--జీ రామ్,వన మహోత్సవం, 15వ్ ఫైనాన్స్ కమిషన్,గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై అడిషనల్ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి జలసిరి కార్యక్రమం ప్రాధాన్యత,నీటి సంరక్షణ అవసరం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు,ప్రతి ఊరికి ఊట కుంటలు,ప్రతి పంటకు నీటి కుంటలు నిర్మించి వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచే చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆగస్టు 15లోపు జిల్లాలో ఒక లక్ష ఇంకుడు గుంతలను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ కింద గ్రామీణ కుటుంబాలకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధిపై ఎలాంటి ప్రభావం పడకుండా పనులు కల్పించాలని ఆదేశించారు. 12 కోట్ల పనిదినాల లక్ష్య సాధనకు సమష్టిగా కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు సుమారు 60 మంది కూలీలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతి గ్రామంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ కమిటీగా ఏర్పడి కూలీల సంఖ్య పెంచాలన్నారు. వన మహోత్సవం



కార్యక్రమంలో భాగంగా జిల్లాలో విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాలు మరియు విలేజ్ ఆర్గనైజేషన్ భవనాల పనులను వేగవంతం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ, జలసిరి, వీబీ--జీ రామ్,వన మహోత్సవం కార్యక్రమాల లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని,ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామీణ కుటుంబానికి ఉపాధి హామీ కింద విస్తృతంగా పనిదినాలు కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి ముషాయిదా బేగం,డీపీఓ శ్రీకాంత్,పంచాయత్ రాజ్ ఈ.ఈ ప్రభాకర్,వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు లక్ష్యసాధనలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం

**-ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసానికి ఇది నిదర్శనం**

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 25:**

10 శాతం అదనపు విద్యార్థుల నమోదు లక్ష్యసాధనలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య తో కలిసి యు – డైస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో జూలై 25, 2026 నాటి విద్యార్థుల నమోదు నివేదికను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2025–26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో నమోదైన విద్యార్థుల సంఖ్య కంటే 10 శాతం అదనపు విద్యార్థులను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించిందని, గత విద్యా సంవత్సరంలో జిల్లాలో 43 వేల 72 మంది విద్యార్థులు ఉండగా, 2026–27 విద్యా సంవత్సరానికి 47 వేల 379 మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 45 వేల 350 మంది విద్యార్థులు నమోదయ్యారని, గత సంవత్సరంతో పోలిస్తే ఇప్పటికే 2 వేల 278 మంది అదనంగా చేరారని, దీనితో 10 శాతం అదనపు నమోదు లక్ష్యంలో 95.72 శాతం సాధించి మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా 2వ స్థానంలో, జగిత్యాల జిల్లా 3వ స్థానంలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని 275 ప్రభుత్వ పాఠశాలలు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 10 శాతం కంటే అధిక విద్యార్థుల నమోదును సాధించాయని తెలిపారు. మండలాల వారీగా మందమర్రి, జైపూర్ మండలాలు 100 శాతం లక్ష్యాన్ని చేరుకోగా, హాజీపూర్ 99.91 శాతం, నస్పూర్ 99.76 శాతం, భీమారం 98.24 శాతం, నెన్నెల్ 98 శాతం అత్యుత్తమ పురోగతి సాధించాయని తెలిపారు. మొత్తం 18 మండలాలలో 10 మండలాలు 96 నుంచి 100 శాతం వరకు లక్ష్యాన్ని చేరుకున్నాయని తెలిపారు. జూలై 23 నాటి యు – డైస్ గణాంకాల ప్రకారం 3 వేల 352 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలలో చేరడం ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో అత్యున్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయులతో పాటు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (స్మార్ట్ టీవీలు), ఐసిటి కంప్యూటర్ ల్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌ల ద్వారా డిజిటల్ విద్యను అందిస్తున్నామని, ఈ విద్యా సంవత్సరంలో 82 పాఠశాలలలో కంప్యూటర్ బోధకులను నియమించడం జరిగిందని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు బలోపేతం చేయడంతో పాటు 8 అకాడమిక్ పర్యవేక్షక బృందాలను ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. బాలికలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు రెసిడెన్షియల్ విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పిస్తున్నామని, అవసరమైన వసతి గృహ, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా



విద్యాధికారి తెలిపిన వివరాల ప్రకారం ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలో చదువు పూర్తి చేసిన విద్యార్థులను తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో స్వయంగా చేర్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసిన బాలికలను కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు. జిల్లా స్థాయిలో తరచూ జూమ్ సమీక్షలు నిర్వహించడం, మండల విద్యాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం, ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు మారే విద్యార్థుల బదిలీలను వేగంగా ఆమోదించడం, 8 అకాడమిక్ పర్యవేక్షణ బృందాల ద్వారా పాఠశాలల పనితీరును మెరుగుపరచడం వంటి చర్యల ఫలితంగానే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందని తెలిపారు.

## అపర భగీరథుడు తుమ్మలకు కృతజ్ఞతలు

**-మర్యాద పూర్వకంగా కలిసిన "డా.పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్" సభ్యులు**

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో :**



గోదావరి నది జలాలను ఖమ్మం జిల్లా నేలపైకి తీసుకొచ్చిన అపర భగీరథుడు తుమ్మల నాగేశ్వరరావుకు డాక్టర్ పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంలో తుమ్మలను మర్యాద పూర్వకంగా కలిసిన అసోసియేషన్ సభ్యులు ఈ మేరకు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖమ్మం జిల్లా వ్యవసాయ భూములు ఎండిపోతున్నందున సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లాలో పారించిన అపర భగీరథుడు తుమ్మల అని కొనియాడారు. జిల్లాలో సాగు, తాగు నీటి ఎద్దడి ఈ సందర్భంగా పులిపాటి వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు అలాగే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి పూనుకొని ఖమ్మం నగరం ప్రఖ్యాత నగరంగా మారడానికి కంకణం కట్టుకున్న ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు 47 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హరిత భవనం కూడా జిల్లా జాతిని మరింత చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్నాయక్ వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శులు మాధవరావు శ్రీనివాసరావు ట్రెజరర్ వరప్రసాదరావు నారాయణ పుల్లయ్య పవన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓబిసి మహాసభలను విజయవంతం చేయండి

**-ఆగష్టు 7న బెంగళూరులో ఓబీసీ జాతీయ మహాసభ**

**-మహాసభ వాల్ పోస్టర్లు, కరపత్రాలు విడుదల**



**మందమర్రి, జూలై 25 అక్షర కలం:**

బిపి మండల్ డే సందర్భంగా ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించు అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహాసభలను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు కొండిల్ల శ్రీనివాస్ కోరారు. శనివారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభ వాల్ పోస్టర్లను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీల ఐక్యత హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఈ మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం మండల్ కమిషన్ 1980లో తన నివేదికలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లు, భూ సంస్కరణలు, వెనుకబడిన వర్గాలకు విద్యలో కోటాలు కల్పించాలని సిఫారసు చేసిందని, ఆగస్టు 7న మండల్ కమిటీ సిఫార్సులు అమలులోకి వచ్చిన సందర్భంగా గత 11 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో ఓబిసి మహా సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సైతం 11వ ఓబీసీ జాతీయ మహాసభలను బెంగళూరులో నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఓబిసి జాతీయ మహాసభ కార్యక్రమానికి బీసీ లందరూ పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు .దేశ వ్యాప్తంగా ఉన్న బీసీలంతా రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకం కావాలని, వారిని ఏకతాటి పైకి తీసుకురావడమే లక్ష్యంగా ఆగస్టు 7న బెంగళూరులో 11వ జాతీయ ఓబీసీ జాతీయ మహాసభను నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 80 కోట్ల మంది ఓబీసీ ల డిమాండ్ల పరిష్కారమే ధ్యేయంగా, రాజ్యాధికారమే లక్ష్యంగా ఈ మహాసభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది 11వ జాతీయ మహాసభను బెంగళూరులోని డాక్టర్ మన్మోహన్ సింగ్ సిటీ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహిస్తుండగా, ఈ మహాసభకు 29 రాష్ట్రాల నుంచి ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తడిగొప్పుల రవిరాజా, రాయబారపు కిరణ్, ముదారపు శేఖర్, గాండ్ల సంజీవ్, మద్ది వేణు గోపాల్ గౌడ్, జాడ క్రాంతి కుమార్, గరిగె సుమన్, మాయ రమేష్,ఖలీం, చోటు, రెడ్డి రాజుల కిరణ్ లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**మందమర్రి, జూలై 25 అక్షర కలం:**



భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణ అందరూ సామాజిక బాధ్యతగా భావించాలని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవా తెలిపారు. ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుద్దాల ప్రభుదేవా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ వంతుగా కనీసం ఒక మొక్కను నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు ఎదుర్కొన్న అనేక విపత్తులు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను గుర్తు చేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, మద్దెల సంజీవ్, జావీద్ పాషా, పృథ్వి, దిలీప్, కుమారస్వామి, పప్పు వినోద్, అరం సతీష్ లు పాల్గొన్నారు.

అక్షరకలం తెలుగు దినపత్రిక సినిమా CINEMA

# మంచి పాత్రల కోసమే వేచి చూస్తున్నా.. పెళ్లికి కూడా తొందరలేదు: నిధి అగర్వాల్

-జీవితంలో దేని గురించి తాను తొందరపడనన్న నిధి అగర్వాల్
-ప్రాధాన్యత ఉండే పాత్రలు చేయడానికి తమిళ చిత్రసీమ సరైన వేదిక అని వ్యాఖ్య
-తనది సున్నితమైన మనస్తత్వమన్న నిధి



సినిమా అవకాశాల కోసం తాను ఎప్పుడూ తొందరపడనని... జీవితంలో సినిమాలైనా, పెళ్లయినా దేనికీ హడావుడి పడేది లేదని నటి నిధి అగర్వాల్ స్పష్టం చేసింది. మంచి కథలు, అర్థవంతమైన పాత్రల కోసమే తాను వేచి చూస్తున్నానని తెలిపింది. 'ఈశ్వరన్', 'భూమి', 'కళగ తలైవన్' చిత్రాల తర్వాత తమిళంలో మళ్లీ నటించకపోవడానికి సరైన ప్రాజెక్ట్ రాకపోవడమే కారణమని చెప్పింది. నటనకు ప్రాధాన్యం ఉండే పాత్రలు చేయడానికి తమిళ చిత్రసీమ సరైన వేదిక అని వ్యాఖ్యానించింది. పవన్ కల్యాణ్‌తో 'హరి హర వీరమల్లు', ప్రభాస్‌తో 'ది రాజా సాబ్' వంటి భారీ చిత్రాల్లో నటించడాన్ని గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు నిధి తెలిపింది. ప్రస్తుతం తెలుగు, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్లే తమిళ సినిమాలకు కాస్త దూరమయ్యానని పేర్కొంది. వృత్తిపరంగా తాను ఎంతో కష్టపడతానని, అయితే మిగతా విషయాల్లో చాలా సోమరినని సరదాగా వ్యాఖ్యానించింది. అలాగే తనది చాలా సున్నితమైన మనస్తత్వమని, అందుకే భావోద్వేగాలను బయటకు చూపించనని తెలిపింది. ప్రస్తుతం మరో రెండు కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వాటి వివరాలు వెల్లడిస్తానని నిధి చెప్పింది. ఇకపోతే ఆమె త్వరలోనే 'మిరాయ్' పార్ట్-2 తో పాటు హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్' చిత్రాల ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మోహన్ బాబు దేశంలోని గొప్ప నటుల్లో ఒకరు: దర్శకుడు అజయ్ భూపతి ప్రశంసల వర్షం



శ్రీనివాస మంగాపురం చిత్రంలో మోహన్ బాబు కీలకపాత్ర అజయ్ భూపతి దర్శకత్వంలో జయకృష్ణ ఘట్టమనేని, రాషా థడానీ జంటగా చిత్రం మోహన్ బాబుపై అజయ్ భూపతి ప్రశంసల వర్షం మీరు అద్భుతమైన, మేధావి అయిన నటుడు అంటూ పోస్ట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఇంకా చాలా విషయాలు పంచుకుంటానని వెల్లడి విలక్షణ నటుడు, కలెక్షన్ కింగ్ మోహన్ బాబుపై దర్శకుడు అజయ్ భూపతి ప్రశంసల వర్షం కురిపించారు. మోహన్ బాబు భారతీయ సినిమా గర్వించదగ్గ గొప్ప నటుల్లో ఒకరని కొనియాడారు. తాను దర్శకత్వం వహిస్తున్న 'శ్రీనివాస మంగాపురం' చిత్రంలో మోహన్ బాబుతో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకుంటూ అజయ్ భూపతి సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని, అభిమానాన్ని వ్యక్తం చేశారు. అజయ్ భూపతి తన పోస్టులో, "మీరు అద్భుతమైన, మేధావి అయిన నటుడు. భారతీయ సినిమాలోని గొప్ప నటులలో మీరు ఒకరు. మీకంటూ ఓ ప్రత్యేకమైన శైలి ఉంది. మీ బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ, స్క్రీన్ ప్రెజెన్స్... ప్రతి ఒక్క క్షణాన్ని నేను ఆస్వాదించాను. నేను సినిమాలు చూడటం మొదలుపెట్టినప్పటి నుంచి మీ చిత్రాలను ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడు మిమ్మల్ని డైరెక్ట్ చేసే అదృష్టం కలిగినందుకు మరింత ఆనందిస్తున్నాను. లవ్ యూ మోహన్ బాబు సర్" అని పేర్కొన్నారు. మోహన్ బాబు గురించి చెప్పాల్సింది ఇంకా చాలా ఉందని, ఆ విషయాలను 'శ్రీనివాస మంగాపురం' సినిమా ఈవెంట్‌లో పంచుకుంటానని అజయ్ భూపతి తెలిపారు. ఒక లెజెండరీ నటుడితో పనిచేయడం వల్ల కలిగిన ఉత్సాహాన్ని, గౌరవాన్ని ఆయన మాటల్లో చూడవచ్చని సినీ వర్గాలు అంటున్నాయి. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై తాజా వ్యాఖ్యలతో అంచనాలు మరింత పెరిగాయి. 'శ్రీనివాస మంగాపురం' చిత్రంలో జయకృష్ణ ఘట్టమనేని, రాషా థడానీ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. మోహన్ బాబు ఒక అత్యంత కీలక పాత్రలో కనిపించనున్నారు. నరేశ్, బ్రహ్మాజీ, అజయ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అశ్విని దత్ సమర్పణలో చందమామ కథలు పిక్చర్స్ బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, జయకృష్ణ గుమ్మడి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఈ చిత్రం జూలై 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం'లో నారా రోహిత్.. ఆసక్తి రేపుతున్న ఫస్ట్ లుక్ పోస్టర్


- వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న సినిమాలో చేరిన నారా రోహిత్
- నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్ విడుదల చేసిన చిత్ర బృందం
- ఈ చిత్రంలో పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్న రోహిత్




అక్టోబర్ 2న సినిమాను విడుదల చేయనున్నట్లు నిర్మాతల ప్రకటన విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంపై ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో డైనమిక్ యాక్టర్ నారా రోహిత్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధికారికంగా ప్రకటించింది. నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఆయనకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ తమ అధికారిక 'ఎక్స్' ఖాతాలో.. "డైనమిక్ నారా రోహిత్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. చాూఖ47 ప్రాజెక్టులోకి మీకు స్వాగతం పలుకుతున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నాం" అని పోస్ట్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో నారా రోహిత్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ పోస్టర్‌ను బట్టి చూస్తే, ఆయన ఈ చిత్రంలో ఒక పోలీస్ అధికారి పాత్రను పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47 –చాూఖ 47' అనే వినూత్నమైన టైటిల్‌ను గత ఏడాది డిసెంబర్‌లో ఖరారు చేశారు. అప్పట్లో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో వెంకటేశ్ రోడ్డు మధ్యలో చిరునవ్వుతో నిలబడి ఉన్న లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. వెంకటేశ్ ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోగా ఇప్పుడు తన ఫేవరెట్ దర్శకుల్లో ఒకరైన త్రివిక్రమ్‌తో జత కట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నిజానికి త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా నటిస్తున్న పూర్తిస్థాయి చిత్రం ఇదే మొదటిది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా రాకపోయినా వెంకటేశ్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రానికి త్రివిక్రమ్ రచయితగా పనిచేశారు. ఆ సినిమా విజయంలో ఆయన సంభాషణలు కీలక పాత్ర పోషించాయి. ఇప్పుడు నేరుగా ఆయన దర్శకత్వంలోనే సినిమా వస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. గత ఏడాది ఆగస్టులో ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరగ్గా, ఈ బుధవారం నుంచి అధికారికంగా షూటింగ్ ప్రారంభం కానుంది. చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు. నారా రోహిత్ చేరికతో సినిమా తారాగణం మరింత బలంగా మారింది.

# ధనుష్ కొత్త చిత్రం 'ఓం'... టైటిల్ టీజర్ అదిరింది!

- ధనుష్ 55వ చిత్రానికి 'ఓం' అనే టైటిల్ ఖరారు
- 'ఫస్ట్ స్ట్రైక్' పేరుతో తెలుగు టైటిల్ టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం
- మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల వంటి భారీ తారాగణం
- రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో వస్తున్న చిత్రం
- అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల



విలక్షణ నటుడు ధనుష్ తన 55వ సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. భారీ అంచనాల నడుమ వస్తున్న ఈ చిత్రానికి 'ఓం' అనే శక్తివంతమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా 'ఫస్ట్ స్ట్రైక్' పేరుతో తెలుగు టైటిల్ టీజర్‌ను చిత్రబృందం శనివారం విడుదల చేసింది. ఈ టీజర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో తారాగణం ఓ రేంజ్‌లో ఉంది. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, నాచురల్ బ్యూటీ సాయి పల్లవి, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ శ్రీలీల కీలక పాత్రల్లో నటిస్తుండటంతో ఇది ఒక భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకుంటోంది. 'చాప్టర్ 1: రుధిరం – ది బ్లడ్ వుడ్' అనే ట్యాగ్‌లైన్‌తో విడుదలైన పోస్టర్లు, టీజర్ సినిమా ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతుందో తెలియజేస్తున్నాయి. ధనుష్ ఇందులో సరికొత్త, ఉగ్రమైన అవతారంలో కనిపించనున్నట్లు టీజర్ స్పష్టం చేస్తోంది. ధనుష్ సొంత నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్‌తో కలిసి ఆర్–టేక్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి. శ్రద్ధా అగర్వాల్, అజ్మత్ జగ్మద్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. సాయి అభ్యంకర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాను 2026 అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. విభిన్నమైన కథాంశంతో, భారీ తారాగణంతో వస్తున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda-508 001 (Telangana) Printed at Pittale Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda 508 001. (Telangana) Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955